SRI GAYATRI AYURVEDIC
MULTI SPECIALITY CENTRE
శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్
మల్టీ స్పెషాలిటీ సెంటర్
GIAYS

D.No. 58-15-124,
Santhinagar,
NAD 'x' Road,
Visakhapatnam-530016
Email: srigayatriayurvedavskp@gmail.com
ph:9247011553

APTEL RNI NO: 62061/2015

# వార్తావళి

తెలుగు దినపత్రిక


వివాహ మరియు గృహ సంబంధమైన
శుభ ముహూర్తములు మరియు
పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం
నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును
బులుసు వెంకట సుబ్రహ్మణ్యం
M.A. Astrology
#135/B.Sector-3, Ukkunagaram, Vizag-32
bulusu333@gmail.com ph:7032034001, 8500159006

విశాఖపట్నం : గురువారం 09 జూలై 2020 | ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం | VAARTAVALI TELUGU DAILY | పేజీలు : 8 | రూ. 1.00 | సంపుటి 5 | సంచిక 146

# 'వైసిపి రైతుల పక్షపాతి'

## వైఎస్సార్ రైతు దినోత్సవ కార్యక్రమం ప్రారంభం



**తాడేపల్లి, వార్తావళి, జూలై 8:** 'గత టీడీపీ ప్రభుత్వం వ్యవసాయ రుణాలకు 1150 రూపాయల కోట్లు వడ్డీ బకాయిలు పెట్టింది. 57 లక్షల మంది రైతులకు ఆ బకాయిలను నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తున్నాం. సున్నా వడ్డీ పథకంపై రైతులకు బకాయిలంటిన్నీ పూర్తిగా చెల్లిస్తున్నాం. మాది రైతుల పక్షపాతి ప్రభుత్వం అని ఈరోజున గర్వంగా చెబుతున్నా' అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని వైఎస్సార్ రైతు దినోత్సవంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. బుధవారం వైఎస్సార్ జయంతి సందర్భంగా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వైఎస్సార్ రైతు దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ హయాంలో వడ్డీలేని రుణాల కోసం రైతులకు బకాయి పడ్డ 1054 కోట్ల రూపాయలను సీఎం విడుదల చేశారు. ఇప్పటికే వడ్డీలేని రుణాల కోసం 96.50 కోట్ల రూపాయలను విడుదల చేసింది. కాగా టీడీపీ హయాంలో రైతులకు వడ్డీలేని రుణాలు కింద చెల్లించాల్సి బకాయిల మొత్తం 1150 కోట్ల రూపాయలుగా ఉంది. దీంతో పాటు రాష్ట్రంలోని 5 సహకార చక్కెర కర్మాగారాల పరిధిలో రైతులకు అప్పటి టీడీపీ ప్రభుత్వం చెల్లించాల్సిన 54.6 కోట్ల పాత బకాయిలను కూడా సీఎం జగన్ విడుదల చేశారు. దీంతో పాటు విజయవాడలోని స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి రిమోట్ కంట్రోల్ ద్వారా శంకుస్థాపన చేశారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం వైఎస్ జగన్ రైతులు, ఇతర అధికారులతో మాట్లాడారు. 'రైతులకు మంచి చేసిన నాయకుడు వైఎస్సార్. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చే ఫైల్‌పై వైఎస్ఆర్ తొలి సంతకం చేశారు.. రైతుల కరెంట్ బకాయిలను కూడా రద్దు చేసిన ఘనత వైఎస్సార్‌ది. మనం ఇప్పుడు ప్రతి రైతుకు రూ.50వేలకుపైగా లబ్ధి పొందేలా మేలు చేస్తున్నాం. వైఎస్ అంటే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్‌లు గుర్తుకొస్తాయి. వైఎస్సార్ జయంతిని రైతు దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం. అక్టోబర్‌లో 2019-20కి సంబంధించిన ఖరీఫ్ రుణాల వడ్డీ చెల్లింపులు, మార్చిలో రబీ రుణాల వడ్డీ చెల్లింపు చేస్తాము. రైతుల కోసం 1907 కాల్ సెంటర్ ఏర్పాటు చేశాము. రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయ యంత్రాలు ఉంటాయి. ఆర్‌బీకేల ద్వారా పశువులకు ఉచితంగా కృత్రిమ గర్భదారణ సేవలు అందించనున్నాం. సహకారరంగంలోని చక్కెర రైతులకు గత ప్రభుత్వంలోని 88 కోట్ల రూపాయల బకాయిల్లో ఇప్పటికే 34 కోట్ల రూపాయలు చెల్లించాం.. తాజాగా ఇవాళ 54.6 కోట్ల రూపాయలు విడుదల చేశాం. రాష్ట్రంలో నాలుగు కొత్త ఫిషింగ్ హార్బర్‌లకు1300 కోట్ల రూపాయలతో ఒప్పందాలు చేసుకున్నాయి. కేంద్రప్రభుత్వం, నాబార్డ్‌లతో కలిసి రాష్ట్రప్రభుత్వం ఎంవోయూలు చేసుకుంది. రూ.13500 చొప్పున ప్రతి రైతు కుటుంబానికి పెట్టుబడి సాయం అందించాం. రూ.10,240 కోట్లు రెండు విడతల్లో రైతుభరోసా అందించాం. 10,461 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశాం. విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతులకు అండగా ఉంటాం. ఉద్యానవన పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసింది. పొగాకు రైతులకు కూడా అండగా ఉంటున్నాం. పొగాకును కూడా మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. గత ప్రభుత్వం బకాయిలుగా పెట్టేసిన రూ.960 కోట్ల రూపాయను కూడా మన ప్రభుత్వం చెల్లించింది. గత ప్రభుత్వం విత్తన బకాయిలుగా పెట్టిన రూ.384 కోట్ల రూపాయలు కూడా మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించగలిగింది. గత ప్రభుత్వం 2018-19 ఏడాదికి సంబంధించి రబీ బీమా ప్రీమియం ను రూ.120 కోట్లు చెల్లించి , మన ప్రభుత్వం కంపెనీలతో చర్చలు జరిపి రూ.590 కోట్ల పంటల బీమా డబ్బులు రైతులకు ఇప్పించగలిగాం. రైతులకు నాణ్యమైన విద్యుత్ఇవ్వాలని చెప్పి, ఇప్పటికే 83శాతం ఫీడర్లను మెరుగుపరిచాం. రూ.1700 కోట్ల రూపాయలు కరెంటు సదుపాయాలను మెరుగుపరచడానికి ఇచ్చాం. దేశ చరిత్రలో తొలిసారిగా పంటల బీమా సొమ్మును రైతుల తరఫున కడుతున్న రాష్ట్రం కూడా మనదే. ఆక్వా రైతులకు సరఫరా చేసేలా రూ.700 కోట్ల సబ్సిడీ భారాన్ని ప్రభుత్వం మోస్తోందని చెప్పడానికి గర్వపడుతున్నా. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, రూ.2 వేల కోట్ల ప్రకృతి విపత్తుల నిధిని ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వం పెట్టిన రూ.8,655 కోట్ల వ్యవసాయ విద్యుత్ బకాయిలను చెల్లించాం. గత ప్రభుత్వంలో ధాన్యం సేకరణకు చెల్లించాల్సిన రూ.960 కోట్లను కూడా చెల్లించాం. రూ.384 కోట్ల విత్తన బకాయిలను కూడా చెల్లించాం. గత ప్రభుత్వం పెట్టిన రూ.122 కోట్ల బీమా ప్రీమియంను కూడా చెల్లించాం. రైతులకు 83శాతం ఫీడర్ల ద్వారా పగటిపూటే 9గంటల విద్యుత్ అందిస్తున్నాం. రబీ నాటికి మిగిలిన ఫీడర్లను అందుబాటులోకి తీసుకొస్తాం. ఈ ఏడాది రైతు బీమా కింద రూ.1456 కోట్లు చెల్లించాం. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ అందించాం. రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాగు చేశాం. రూ.2వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధిని కూడా ప్రారంభించాం. రూ.3,050 కోట్లతో రైతుల పంటలు కొనుగోలు చేశాం. వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్‌ట్యాక్స్ కూడా రద్దు చేశాం. జలయజ్ఞం పనులు వేగంగా సాగుతున్నాయి.. ఆరు ప్రాజెక్టులను ఈఏడాదే ఆపరేషన్లోకి తీసుకు వస్తున్నాం' అని వైఎస్ జగన్ వెల్లడించారు.

## సీనియర్ నటి జయంతికి తీవ్ర అస్వస్థత



**బెంగళూరు:** ప్రముఖ సీనియర్ నటి జయంతి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబసభ్యులు ఆమెను ఆసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఆమె వెంటిలేటర్ మీద ఉన్నట్లు సమాచారం. శ్వాస సంబంధ సమస్యతో ఇబ్బంది పడటంతో జయంతిని నిన్న (మంగళవారం) హుటాహుటిన ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. 35 ఏళ్లుగా ఆమె ఆస్తమాతో బాధపడుతున్నట్లు సన్నిహితులు పేర్కొన్నారు. ప్రస్తుతం వెంటిలేటర్ మీద చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని 24 గంటలపాటు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. 1945లో బళ్లారిలో జయంతి జన్మించారు. తెలుగు, తమిళం, కన్నడ, మళయాళం, హిందీ, మరాఠీ భాషల్లో దాదాపు 500కిపైగా చిత్రాల్లో నటించారు. తెలుగులో హీరోయిన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. 'పెదరాయుడు'లో రజనీకాంత్‌కు చెల్లెలుగా, మోహన్‌బాబుకు అత్తయ్యగా నటించి మెప్పించారు. 1950వ దశకం నుంచి ఆమె చిత్ర పరిశ్రమలో ఉన్నారు. కర్ణాటక స్టేట్ ఫిల్మ్ అవార్డులు, ఉత్తమ నటి, ఉత్తమ సహాయ నటిగా ప్రెసిడెంట్ మెడల్, రెండు ఫిల్మ్‌ఫేర్ అవార్డులను ఆమె అందుకున్నారు. కన్నడ చిత్రసీమ 'అభినయ శారద'అనే బిరుదుతో జయంతిని సత్కరించింది.

## నిమ్మగడ్డ పునర్నియామకంపై మధ్యంతర ఆదేశాలు ఇవ్వలేమన్న సుప్రీం



**హైదరాబాద్, వార్తావళి, జూలై 8:** నిమ్మగడ్డ రమేశ్ కుమార్‌ను ఎస్ఈసీగా పునర్నియమించాలన్న హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన ఏపీ సర్కారుకు నిరాశ తప్పలేదు. నిమ్మగడ్డ రమేశ్ కుమార్ పునర్నియామకంపై స్టే ఇవ్వలేమంటూ సుప్రీంకోర్టు నిరాకరించింది. మధ్యంతర ఆదేశాలు ఇవ్వడం కుదరదని స్పష్టం చేసింది. అటు, ఎన్నికల నిర్వహణపైనా మాట్లాడదలుచుకోలేదని చీఫ్ జస్టిస్ ఎస్ఏ బోబ్డే స్పష్టం చేశారు.

## సోనియా ఫ్యామిలీకి షాక్..



**ఢిల్లీ:** చైనాతో రాహుల్ గాంధీ ఫౌండేషన్‌కు సంబంధాలున్నాయని.. చైనా ఎంబసీ నుంచి ఆ ఫౌండేషన్‌కు పెద్ద మొత్తంలో నిధులు అందుతున్నాయని ఆరోపించారు. ఈ సంబంధాల వల్ల కాంగ్రెస్ అగ్రనేతలు చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఇటీవల విరుచుకుపడ్డారు. గాంధీ కుటుంబానికి కేంద్రం షాకిచ్చింది. గాంధీ ఫ్యామిలీకి చెందిన చారిటబుల్ ట్రస్ట్‌లపై విచారణకు కేంద్రహోంశాఖ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. రాజీవ్ గాంధీ ఫౌండేషన్, రాజీవ్ గాంధీ చారిటబుల్ ట్రస్ట్, ఇందిరా గాంధీ మెమోరియల్ ట్రస్ట్‌లు ఐటీశాఖ చట్టం, వంటి చట్టాలను ఉల్లఘించాయని ఆరోపణలున్నాయి. వాటికి చైనా ఎంబసీ నుంచి నిధులు వచ్చాయని బీజేపీ నేతలు సైతం ఆరోపణలు చేశారు. ఈ క్రమంలోనే ఆయా ట్రస్ట్‌ల అక్రమ లావాదేవీలపై విచారణకు అంతర్ మంత్రిత్వ కమిటీని కేంద్రహోంశాఖ నియమించింది. ఈ కమిటీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ స్పెషల్ డైరెక్టర్‌కు నేతృత్వం వహిస్తారు. భారత్, చైనా సరిహద్దు వివాదం నేపథ్యంలో కేంద్రమంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతల మధ్య మాటల యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. చైనా బలగాలు భారత భూభాగంలోకి చొచ్చుకొచ్చాయని.. దీనిపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని సోనియా, రాహుల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మన భూభాగంలోకి ఎవరూ అడుగుపెట్టలేదని ప్రధాని మోదీ స్వయంగా ప్రకటన చేసినప్పటికీ.. పదే పదే ఆరోపణలు చేశారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్‌పై కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ సహా పలువురు నేతలు సంచలన ఆరోపణలు చేశారు. చైనాతో రాహుల్ గాంధీ ఫౌండేషన్‌కు సంబంధాలున్నాయని.. చైనా ఎంబసీ నుంచి ఆ ఫౌండేషన్‌కు పెద్ద మొత్తంలో నిధులు అందుతున్నాయని ఆరోపించారు. ఇటీవల రూ.90 లక్షల మేర నిధులు వచ్చాయని తెలిపారు. ఈ సంబంధాల వల్ల కాంగ్రెస్ అగ్రనేతలు చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. ఈ క్రమంలోనే గాంధీ కుటుంబానికి చెందిన చారిటబుల్ ట్రస్ట్‌లపై విచారణకు ప్రత్యేక కమిటీని నియమించడం చర్చనీయాంశమైంది.

## ప్రైవేటు ఆస్పత్రికి తరలించేందుకు అచ్చెన్నకు అనుమతి



**అమరావతి, వార్తావళి, జూలై 8:** మాజీ మంత్రి, టీడీఎల్పీ ఉప నేత, టెక్కలి ఎమ్మెల్యే కింజరావు అచ్చెన్నాయుడిని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అందించేందుకు హైకోర్టు అనుమతిచ్చింది. తనకు ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అందించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ అచ్చెన్నాయుడు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గతంలోనే విచారణ చేపట్టిన్న ఉన్నత న్యాయస్థానం నిర్ణయాన్ని పెండింగ్‌లో ఉంచింది. తాజాగా విజయవాడ, గుంటూరులోని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించే అంశంపై ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మాసనం గుంటూరులోని రమేశ్ ఆస్పత్రికి తరలించేందుకు అనుమతిచ్చింది. ఈఎస్ఐ మందుల కొనుగోళ్లకు సంబంధించిన ఆరోపణలపై గత నెల 12న అవినీతి నిరోధకశాఖ(ఏసీబీ) అధికారులు అచ్చెన్నను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఏసీబీ కస్టడీలోనే ఉంటున్నారు.

## 1 నుంచి 6 తరగతులకు 3 విడతల విధానం



**అమరావతి, వార్తావళి, జూలై 8:** ప్రభుత్వ పాఠశాలల్లో 1-6 తరగతుల్లో మూడు విడతల విధానాన్ని అమలు చేయనున్నారు. విద్యా సంవత్సరాన్ని 3 విడతలుగా విభజించి, పుస్తకాలను రూపొందించారు. ఒక్కో సబ్జెక్టుకు 3 పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్‌లు అందిస్తారు. ఆంగ్ల మాధ్యమంపై కేసు సుప్రీంకోర్టులో ఉండటంతో ఇప్పుడు ఒకే పుస్తకంలో తెలుగు, ఆంగ్ల మాధ్యమ పాఠ్యాంశాలను ముద్రిస్తున్నారు. కన్నడం, తమిళం, ఉర్దూ లాంటి వాటికి ఒకే మాధ్యమం ఉంటుంది. మొదటి విడత పుస్తకాల ముద్రణ ప్రారంభమైంది.

**ఇదీ కొత్త విధానం:** ఒక్కో సబ్జెక్టులో పాఠ్యాంశాలను మూడుగా విభజించి పుస్తకాలు ఇస్తారు. విడతల వారీగా విద్యార్థుల సామర్థ్యాలు విశ్లేషించి, పరీక్షలు నిర్వహిస్తారు. ఇప్పటివరకు 1-5 తరగతులకు సమ్మెటివ్ పరీక్షలు రెండు, ఫార్మేటివ్‌లు-4 నిర్వహిస్తుండగా.. వీటిని నిర్వహించాలా? అంతర్గత పరీక్షలతోనే విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయాలా? అనే దానిపైనా కసరత్తు కొనసాగుతోంది. విద్యార్థుల బ్యాగు మోత తగ్గించేందుకు, ఒత్తిడి నివారణకు ఈ విధానాన్ని తీసుకొస్తున్నారు. భాషలకు సంబంధించి ఒకే మాధ్యమంలో, ఇతర సబ్జెక్టులకు రెండు మాధ్యమాల్లో పాఠాలు ఉంటాయి. ప్రతి పుస్తకానికీ ఒక వర్క్‌బుక్ ఉంటుంది. విద్యార్థులు వీటిలోనే తరగతి, హోం వర్కులకు సమాధానాలు రాయాలి. మొదటి విడత ముగింపులో విద్యార్థులు అప్పటివరకు నేర్చుకున్న పాఠ్యాంశాలపై పరీక్ష ఉంటుంది. రెండో విడతలో మొదటి విడత నుంచి 20%, ప్రస్తుత పాఠ్యాంశాల నుంచి 80% ప్రశ్నలుంటాయి. మూడో విడతలో.. మొదటి, రెండు విడతల పాఠ్యాంశాల నుంచి 10% చొప్పున, ప్రస్తుత పాఠాల నుంచి 80% ప్రశ్నలు ఇస్తారు.

## శ్రీకాకుళం జిల్లాను విడదీయొద్దు: ధర్మాన




**అమరావతి, వార్తావళి, జూలై 8:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి నవ్యాంధ్రలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తారన్న వార్తలు వస్తూనే ఉన్నాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కూడా కొత్త జిల్లాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిపై వైకాపా నేత ధర్మాన ప్రసాదరావు స్పందించారు. జిల్లాల సంఖ్య పెంచాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అయితే శ్రీకాకుళం జిల్లా విభజనపై తమ అభిప్రాయాలు తీసుకోవాలని కోరారు. పార్లమెంటు స్థానం ప్రాతిపదికన జిల్లాను విడదీయవద్దని అన్నారు. జిల్లా విభజనపై ప్రజలు ఆవేదన చెందుతున్నారని చెప్పారు. శ్రీకాకుళాన్ని విభజిస్తే రాజకీయంగానూ దెబ్బతింటామని ధర్మాన అభిప్రాయపడ్డారు.

## వైఎస్ఆర్‌కు నివాళులర్పించిన సీఎం జగన్



**కడప, వార్తావళి, జూలై 8:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 71వ జయంతి సందర్భంగా ఆయన తనయుడు, ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి నివాళు లర్పించారు. కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ జీవిత విశేషాలతో విజయమ్మ రాసిన 'నాలో.. నాతో.. వైఎస్ఆర్' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. అనంతరం ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ట్రిపుల్ ఐటీలో కొత్తగా నిర్మించిన అకాడెమిక్ కాంప్లెక్స్ భవనాలను జగన్ ప్రారంభించారు. ట్రిపుల్‌ఐటీ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ సీఎం జగన్ ట్విటర్‌లో పోస్టు చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణం లేని మహానేత అని కొనియాడారు. ఆరోగ్య శ్రీ, 104, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం తదితర పథకాల రూపంలో ప్రజల దృష్టిలో ఆయన ఇంకా జీవించే ఉన్నారని అన్నారు. రైతు పక్షపాతి వైఎస్ఆర్ జయంతిని రైతుదినోత్సవంగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు.

## ఏపీలో 1062 కరోనా కేసులు నమోదు



**అమరావతి, వార్తావళి, జూలై 8:** ఏపీలో కరోనా మహమ్మారి చాపకింద నీరులా విస్తరిస్తోంది. రాష్ట్రంలో కరోనా కేసుల సంఖ్య రోజురోజుకూ అధికమవుతోంది. గడిచిన 24 గంటల్లో కొత్తగా 1062 కరోనా కేసులు నమోదైనట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. దీంతో మొత్తం కేసుల సంఖ్య 22,259కి చేరింది. వీరిలో 11,101 మంది ఇప్పటికే డిశ్చార్జ్ కాగా..8,518 మంది వివిధ ఆస్పత్రుల్లోనూ, 2,376 మంది కొవిడ్ కేర్‌సెంటర్లలోనూ చికిత్స పొందుతున్నారు. తాజాగా 12 మంది కరోనా వైరస్‌తో ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటనలో తెలిపింది. కర్నూలు జిల్లాలో ముగ్గురు ,అనంతపురం, కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఇద్దరు, చిత్తూరు, గుంటూరు, విశాఖలో ఒక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ఇవాళ ఉదయం 9 గంటల వరకు 27,643 నమూనాలను పరీక్షించినట్లు ప్రకటనలో పేర్కొంది.

## నానో మాస్క్‌తో కరోనా కట్టడి

**విశాఖపట్నం:** కరోనా నుంచి మెరుగైన రక్షణ కల్పించే మాస్కను విశాఖకు చెందిన సాంకేతిక నిపుణులు ఆవిష్కరించారు. ఇది ఎన్-95 మాస్క్‌కంటే ప్రయోజనకారి అని ఇందులో భాగస్వాములైన దిల్లీ ఐఐటీలో ఎంటర్‌ప్రెన్యూర్ సెల్ విభాగ మాజీ సభ్యుడు కేవీ రమణ, ఆంధ్ర విశ్వవిద్యాలయ జియో ఇంజినీరింగ్ విభాగంలో పోస్ట్ డాక్టోరల్ ఫెలో డాక్టర్ దేముడు, ఎం.ఎస్.ఆర్.లెదర్ ఇండస్ట్రీకి చెందిన శేషగిరిరావు చెప్పారు. దీనికి 'నానో ఫొటానిక్ ఫిల్టర్ (ఎన్.పి.ఎఫ్.) మాస్క్-99' అని పేరు పెట్టారు. వీరు కొన్ని నమూనా మాస్క్‌లను రూపొందించారు. దిల్లీలోని జాతీయ పరిశోధన అభివృద్ధి కార్పొరేషన్(ఎన్.ఆర్.డి.సి.)తో పాటు ఐ.సి.ఎం.ఆర్.కు నివేదికలు పంపారు. అనుమతులు వచ్చాక మార్కెట్‌లోకి విడుదల చేయనున్నారు. కొత్త మాస్క్‌కు ఐదు పొరలను అమర్చారు.

## వికాస్‌దూబే ప్రధాన అనుచరుడి ఎన్‌కౌంటర్



**లఖ్‌నవూ:** ఉత్తర్‌ప్రదేశ్‌లో 8 మంది పోలీసుల్ని పొట్టనబెట్టుకున్న మోస్ట్‌వాంటెడ్ రౌడీషీటర్ వికాస్ దూబే ప్రధాన అనుచరుడు అమర్ దూబే పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మృతిచెందాడు. ఉత్తర్‌ప్రదేశ్ హమీర్‌పూర్ జిల్లాలోని ఓ ప్రాంతంలో అతడు తలదాచుకున్న విషయాన్ని తెలుసుకున్న యూపీ స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం ఉదయం అతణ్ని పట్టుకోవడానికి వెళ్లగా ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర అదనపు డీజీపీ ప్రశాంత్ కుమార్ వెల్లడించారు. అమర్ దూబేపై రూ. 25 వేల రివార్డు ఉందని తెలిపారు. కాన్పూర్‌లో గత గురువారం వికాస్ దూబే ముఠా జరిపిన కాల్పుల్లో ఎనిమిది మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి పరారీ ఉన్న వారి కోసం పోలీసులు 40 ప్రత్యేక బృందాలుగా విడిపోయి గాలిస్తున్నారు. పొరుగు రాష్ట్రాల పోలీసులు సైతం అప్రమత్తమయ్యారు. సరిహద్దు ప్రాంతాల్లో నిఘా వేసి ఉంచారు. అయితే, వికాస్ దూబే మంగళవారం హరియాణాలోని ఫరీదాబాదులోని ఓ హోటల్లో కనిపించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు హోటల్‌పై దాడి చేయగా.. అప్పటికే అతడు అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. అక్కడే ఉన్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నట్లు సమాచారం. దీంతో దిల్లీ, గురుగ్రామ్ నగరాల పోలీసుల్ని సైతం అప్రమత్తం చేశారు. అలాగే బిజ్‌నౌర్ పట్టణంలో ఓ కారులో వికాస్ దూబే మంగళవారం కనిపించినట్లు కూడా వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో ఆ నగరాన్ని పూర్తి స్థాయిలో జల్లెడ పడుతున్నారు. అలాగే సరిహద్దు రాష్ట్రమైన ఉత్తరాఖండ్ పోలీసుల్ని కూడా అప్రమత్తం చేశారు.

## ఉగ్రవాదులకు కరోనా ఓ అస్త్రం: ఐరాస



**న్యూయార్క్:** ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్‌ను ఉగ్రవాదులు కొత్త అవకాశంగా మలుచుకునే ప్రమాదం ఉందని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ హెచ్చరించారు. ఉగ్రవాదంపై కరోనా ప్రభావాన్ని ఇప్పటికిప్పుడే అంచనా వేయడం సాధ్యం కాకపోయినప్పటికీ.. దీన్ని ఆసరాగా చేసుకునేందుకు ఉగ్రముఠాలు యత్నిస్తున్నాయన్న విషయం సుస్పష్టం అని తెలిపారు. ప్రజల మధ్య విభజన, ప్రాంతీయ అస్థిరత వంటి దుశ్చర్యలకు పాల్పడేందుకు ఉగ్రవాదులు కొవిడ్-19 సంక్షోభాన్ని ఓ అస్త్రంగా మార్చుకునే ప్రమాదం ఉందన్నారు. ఒకప్పుడు సిరియా, ఇరాక్‌లో తన ఆధిపత్యాన్ని కొనసాగించిన ఐసిస్.. ఈ సంక్షోభం ఆసరాగా చేసుకొని మరోసారి తన పట్టుకోసం యత్నింస్తోందని తెలిపారు. సోమవారం ఐరాస ఉగ్రవాద నిరోధక వారోత్సవాల్ని ప్రారంభిస్తూ ఆన్‌లైన్ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే డిజిటల్ సాంకేతికత దుర్వినియోగం, సైబర్ దాడులు, బయో-ఉగ్రవాదం వంటి కొత్తతరం ముప్పుపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఈ సంక్షోభం నొక్కి చెప్పిందని గుటెరస్ తెలిపారు. ప్రత్యర్థి దేశాల మధ్య చిచ్చుపెట్టేందుకు ఇప్పటికే ఉగ్రమూకలు దీన్ని అస్త్రంగా మార్చుకున్నాయనడానికి ఆధారాలున్నాయన్నారు. అందులో భాగంగానే వివిధ దేశాలపై 'కాన్స్పిరసీ థియరీ'లు వెలుగులోకి వచ్చాయన్నారు. ఐరోపా సమాఖ్య రాయబారి జోసెఫ్ బోరెల్ మాట్లాడుతూ.. ఈ సంక్షోభంలో ఉగ్రవాద నిరోధానికి పొంచి ఉన్న సవాళ్లపై ప్రపంచదేశాలు ఒక అవగాహనకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదం పీచమణచడానికి కరోనా సంక్షోభం కొత్త సవాల్‌గా నిలిచిందని అమెరికా రాయబారి రిచర్డ్ హాస్ తెలిపారు.

## షూటింగులకు మార్గదర్శకాలు



**న్యూఢిల్లీ:** కరోనా వైరస్ విస్తరిస్తున్న వేళ దాని నుంచి తప్పించుకుంటూనే సినిమాలను చిత్రీకరించేందుకు అవసరమైన ప్రత్యేక మార్గదర్శకాలను (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ప్రభుత్వం తీసుకురానుందని కేంద్ర మంత్రి ప్రకాశ్ జవడేకర్ చెప్పారు. ఎఫ్‌ఐసీసీఐ ఫ్రేమ్స్ 2020 కార్యక్రమాన్ని మంగళవారం వర్చువల్‌గా ప్రారంభించిన ఆయన ఈ విషయం తెలిపారు. షూటింగులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలతో ప్రభుత్వం ముందుకు రానుందని చెప్పారు. టీవీ సీరియళ్లు, సినిమాలు, కో ప్రొడక్షన్, యానిమేషన్, గేమింగ్ వంటి రంగాల్లో ప్రోత్సాహకాలు అందించనున్నట్లు వెల్లడించారు. దేశంలో చిత్రీకరిస్తున్న సినిమాలను 150 దేశాల్లో చూస్తున్నారన్నారు. సినీ పరిశ్రమ ప్రముఖులు, సీనియర్లు తమ ఆలోచనలు పంచుకునేందుకు ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న ఎఫ్‌ఐసీసీఐ ఫ్రేమ్స్ 2020 వేదిక కానుంది. కరోనా కారణంగా ఈ ఏడాది ఈ కార్యక్రమాన్ని వర్చువల్‌గా నిర్వహించనున్నారు.

# గాలి ద్వారానూ కరోనా..కొట్టిపారేయలేం



**జెనీవా:** కరోనా మహమ్మారి గాలి ద్వారా వ్యాప్తిస్తుందన్న వాదనను కొట్టిపారేయలేమని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) అంగీకరించింది. దీనికి సంబంధించి తాజాగా వెలువడుతున్న ఆధారాల్ని పరిగణనలోకి తీసుకుంటున్నట్లు వెల్లడించింది. అయితే, మరింత పక్కా ఆధారాల కోసం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంది. గాలి ద్వారా వైరస్ వ్యాపిస్తుందనడానికి సరైన ఆధారాలు ఉన్నాయంటూ ఇటీవల వివిధ దేశాలకు చెందిన 239 మంది శాస్త్రవేత్తల బృందం డబ్ల్యూహెచ్‌వోకు లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వైరస్ వ్యాప్తి సంబంధించిన మార్గదర్శకాల్ని సవరించాలని వారు కోరారు. "జనం రద్దీగా ఉన్న ప్రాంతాల్లో, గాలి, వెలుతురు సరిగా లేని ప్రదేశాల్లో గాలిద్వారా వైరస్ వ్యాపిస్తుందన్న వాదనను కొట్టిపారేయలేం. అయితే, దీనికి సంబంధించిన మరిన్ని బలమైన ఆధారాల్ని సేకరించి విశ్లేషించాల్సి ఉంది. ఆ దిశగా మా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి" అని డబ్ల్యూహెచ్‌వో టెక్నికల్ లీడ్ బెనిడెట్టా అలెగ్రాంజీ వివరించారు. గాలి ద్వారా, చిన్న చిన్న తుంపర్ల ద్వారా వైరస్ వ్యాపిస్తుందన్న వాదనపై చర్చిస్తున్నామని సంస్థ మరో ప్రముఖ ప్రతినిధి వాన్ కెరో?వ్ అన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో సమీక్ష జరిపిన తర్వాత మార్గదర్శకాల సవరణపై త్వరలో ఓ ప్రకటన విడుదల చేస్తామని వెల్లడించారు. గాలి ద్వారా వ్యాపిస్తుందన్న శాస్త్రవేత్తల వాదన డబ్ల్యూహెచ్‌వోతో విభేదించడం కాదని బృందంలో ఓ సభ్యుడైన కొలరెడో విశ్వవిద్యాలయానికి చెందిన రసాయన రంగ నిపుణుడు జోస్ జిమెనెజ్ అన్నారు. ఈ వాదనను పరిగణించాలని మాత్రమే తాము కోరినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజల ముందుకు తీసుకురావాలన్న ఉద్దేశంతోనే లేఖ రాశామని తెలిపారు. అనేక చర్చల తర్వాత కూడా డబ్ల్యూహెచ్‌వో మా ఆధారాల్ని అంగీకరించడానికి నిరాకరించడం తో బహిరంగ లేఖ రాయాల్సి వచ్చిందని వివరించారు. అయితే, గాలి ద్వారా, అతి చిన్న తుంపర్ల కారణంగా వైరస్ వ్యాపిస్తుందన్న వాదనను వైద్య వర్గాలు అనాదిగా వ్యతిరేకిస్తూ వస్తున్నాయని తెలిపారు. ఈ వాదన రుజువు చేయడానికి బలమైన ఆధారాలు చూపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల్లో భయాందోళనలు పెరిగిపోతాయన్న కారణంతోనే ఈ విషయాన్ని బహిర్గతం చేయరని వివరించారు. అలాగే, వైద్యులు సైతం చికిత్స చేయడానికి వెనకాడే ప్రమాదం ఉందన్నారు. గాలి ద్వారా వైరస్ వ్యాపిస్తోందని రుజువైతే ఇప్పటి వరకు మహమ్మారి కట్టడికి డబ్ల్యూహెచ్‌వో ఇచ్చిన మార్గదర్శకాల్లో మార్పులు చేయాల్సి ఉంటుంది. భౌతిక దూరం, మాస్కులు ధరించడం వంటి నిబంధనలు మరింత పకడ్బందీగా అమలయ్యేలా కొత్త మార్గదర్శకాలు జారీ చేసే అవకాశం ఉంది. అలాగే, ప్రభుత్వాలు సైతం తమ వైద్య విధానాల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం రావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మరణాల రేటు భారత్‌లోనే తక్కువ!




**దిల్లీ:** భారత్‌లో కరోనావైరస్ ఉద్ధృతి రోజురోజుకు పెరుగుతూనే ఉంది. తాజాగా దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య 7లక్షలు దాటడంతో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరింది. అంతేకాకుండా 20వేల మరణాలతో ప్రపంచంలో ఎనిమిదో స్థానంలో కొనసాగుతోంది. అయితే, ప్రపంచదేశాలతో పోలిస్తే ప్రతి పదిలక్షల మందికి నమోదౌతున్న కేసులు, మరణాల సంఖ్య భారత్‌లోనే తక్కువగా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, కరోనా కేసుల్లో ప్రపంచ సగటు 1453.25(ప్రతి పదిలక్షల మందికి) ఉండగా భారత్‌లో మాత్రం 505.37గా ఉన్నట్లు స్పష్టం చేసింది. చిలీలో అత్యధికంగా ప్రతిపది లక్షల జనాభాకు 15,459 పాజిటివ్ కేసులు నమోదవుతుండగా పెరూలో ఈ సంఖ్య 9070.8గా ఉంది. అత్యధిక తీవ్రత ఉన్న అమెరికాలో 8560.5గా ఉండగా, బ్రెజిల్-7419, స్పెయిన్-5358, రష్యా-4713, యూకే-4204, ఇటలీ-3996, మెక్సికోలో 1955 కేసులు నమోదవుతున్నాయి.

మరణాల్లోనూ తక్కువే..

ప్రపంచవ్యాప్తంగా కరోనా వైరస్ మహమ్మారి కాటుకు బలిఅవుతున్న సంఖ్య భారత్‌లో తక్కువేనని కేంద్రం తెలిపింది. ప్రతి పదిలక్షల జనాభాకు కరోనాతో మరణిస్తున్న వారిసంఖ్య 68.29 (ప్రపంచ సగటు)గా ఉండగా భారత్‌లో మాత్రం 14.27గా ఉన్నట్లు పేర్కొంది. బ్రిటన్‌లో ఈ సంఖ్య 651.4గా ఉండగా స్పెయిన్, ఇటలీ, ఫ్రాన్స్, అమెరికా, పెరూ, బ్రెజిల్‌లు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ సమయంలో భారత్ వైద్య సదుపాయాలు గణనీయంగా పెంచుకున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. జులై 7నాటికి దేశవ్యాప్తంగా 1201 ప్రత్యేక కొవిడ్ ఆసుపత్రులు, 2611 కొవిడ్ ఆరోగ్య కేంద్రాలు, మరో 9909 కొవిడ్ సంరక్షణా కేంద్రాల ద్వారా కరోనా రోగులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపింది. ఇలా సంసిద్ధంగా ఉండడంతోనే రికవరీ రేటును పెంచడంతోపాటు కొవిడ్ మరణాల రేటును తగ్గించగలుగుతున్నట్లు కేంద్రం అభిప్రాయపడింది. ప్రస్తుతం భారత్‌లో కొవిడ్ బాధితుల రికవరీ రేటు 61.13శాతంగా ఉన్నట్లు పేర్కొంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1115 కేంద్రాల ద్వారా కొవిడ్ నిర్ధారణ పరీక్షలు జరుపుతున్నట్లు కేంద్రం వెల్లడించింది.

# వారంలో లక్షా 60వేల కేసులు, 3242 మరణాలు!




**దిల్లీ:** భారత్‌లో కరోనా వైరస్ మహమ్మారి విజృంభణ కొనసాగుతూనే ఉంది. దేశవ్యాప్తంగా వారం రోజులుగా నిత్యం రికార్డు స్థాయిలో 20వేలకు పైగా పాజిటివ్ కేసులు బయటపడుతున్నాయి. తాజాగా గడిచిన 24గంటల్లోనే దేశంలో కొత్తగా 22,752పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో బుధవారం నాటికి దేశంలో కరోనా బాధితుల సంఖ్య 7,42,417కి చేరిందని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇక దేశంలో కొవిడ్ మరణాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. నిన్న ఒక్కరోజే దేశంలో 482మంది కొవిడ్ బాధితులు మృత్యువాతపడడంతో దేశంలో మరణాల సంఖ్య 20,642కి చేరింది. గత వారంరోజుల్లోనే దేశంలో లక్షా 60వేల కేసులు, 3242 మరణాలు సంభవించాయి.

**రికవరీ రేటు 61.13శాతం..**

దేశవ్యాప్తంగా కరోనా వైరస్ బాధితుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ కోలుకుంటున్నవారి సంఖ్య ఆశాజనకంగా ఉంది. ప్రస్తుతం దేశంలో కరోనా బాధితుల రికవరీ రేటు 61.13శాతంగా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. కరోనా సోకిన మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,56,831 మంది కోలుకోగా మరో 2,64,944 యాక్టివ్ కేసులు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ప్రపంచదేశాలతో పోలిస్తే ప్రతి పదిలక్షల మందికి నమోదౌతున్న కరోనా కేసులు, మరణాల సంఖ్య భారత్‌లోనే తక్కువగా ఉన్నట్లు తెలిపింది. కరోనా కేసుల్లో ప్రపంచ సగటు 1453.25 (ప్రతి పదిలక్షల మందికి) ఉండగా, భారత్‌లో మాత్రం 505.37గా ఉన్నట్లు పేర్కొంది. మరణాల సంఖ్య ప్రపంచ సగటు 68.29(ప్రతి పదిలక్షల మందికి)కాగా భారత్‌లో మాత్రం 14.27గా ఉంది. ఇదిలా ఉంటే, ప్రపంచంలో కరోనా కేసులు అత్యధిక నమోదవుతున్న దేశాల జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉండగా, మరణాల్లో ఎనిమిదో స్థానంలో కొనసాగుతోంది.

# చైనాలో బస్సు ప్రమాదం..21 మంది మృతి



బీజింగ్ : వేగంగా ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదవశాత్తూ చెరువులోకి దూసుకెళ్లిన ఘటన చైనాలోని గుయిజౌ ప్రావిన్స్‌లో మంగళవారం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోగా మరో 15 మంది గాయపడ్డారు. రెయిలింగ్‌ను ఢీకొని గుయిజౌ ప్రావిన్సులోని అన్షున్ హొంగ్ షాన్ చెరువులోకి బస్సు దూసుకెళ్లింది. ప్రయాణికుల్లో ఎక్కువగా విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తోంది. కాలేజీ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ నిమిత్తం విద్యార్థులు ఈ బస్సులో ప్రయాణించినట్లు చైనా మీడియా నివేదించింది. గార్డురైల్ గుండా బస్సు అదుపుతప్పి ఒక్కసారిగా చెరువులోకి దూసుకెళ్లిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజిలో రికార్డు అయ్యాయి. దీనికి సంబంధించిన వీడియోను అక్కడి జాతీయ మీడియా ట్విట్టర్ ద్వారా పంచుకుంది. బస్సును బయటకు తీసిన అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేస్తున్నారు.అయితే ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## బ్రెజిల్ అధ్యక్షుడికి కరోనా

**బ్రెసిలియా:** బ్రెజిల్ అధ్యక్షుడు జెయిర్ బోల్సనారో కరోనా బారినపడ్డారు. తనకు పాజిటివ్ వచ్చినట్టుగా బోల్సనారో మంగళవారం ధృవీకరించారు. ఆసుపత్రినుంచి తిరిగి వచ్చిన అనంతరం ఆయన బ్రెసిలియాలోని ప్యాలెస్ లో తన మద్దతుదారులతో మాట్లాడారు. ప్రస్తుతానికి అంతా బాగానే ఉందని వెల్లడించారు. తేలికపాటి లక్షణాలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. మార్చిలో ఫ్లోరిడాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయిన ప్రతినిధి బృందంలో చాలా మంది సభ్యులు వైరస్ బారిన పడటంతో బోల్సోనారోకు నిర్వహించిన కరోనా నిర్ధారిత పరీక్షల్లో మూడుసార్లు నెగిటివ్ వచ్చిన సంగతి తెలిసిందే. బ్రెజిల్‌లో కరోనా శరవేగంగా విస్తరిస్తూ మరణమృదంగం మోగిస్తున్నా లాక్ డౌన్ ప్రకటించేందుకు ససేమిరా అన్న బోల్సోనారో వివాదానికి తెరతీశారు. కాగా కరోనా ప్రభావానికి తీవ్రంగా గురైన దేశాల్లో బ్రెజిల్ ఒకటి. ప్రపంచవ్యాప్తంగా ఈ దేశాల జాబితాలో బ్రెజిల్ రెండో స్థానంలో ఉండగా మొదటి స్థానంలో అమెరికా నిలిచింది. ఇప్పటివరకు 65,000 మందికి పైగా బ్రెజిలియన్లు మరణించగా 1,500,000 మందికి పైగా వ్యాధి బారిన పడ్డారు.

## విద్యా సంస్థల బంద్ కొనసాగింపు



**దిల్లీ:** కరోనా కట్టడిలో భాగంగా విధించిన లాక్‌డౌన్‌లో కేంద్ర ప్రభుత్వం సడలింపులు ఇస్తూ వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రం అన్‌లాక్-2 మార్గదర్శకాలను జారీ చేసింది. విద్యాసంస్థల మూసివేతను ఈ నెల 31 వరకు కొనసాగించాలని సూచించింది. అయితే ఆన్‌లైన్.. దూరవిద్య తరగతులను కొనసాగించుకోవచ్చని తెలిపింది. అంతకుముందు చిత్రపరిశ్రమకు కేంద్రం త్వరలో మార్గదర్శకాలు విడుదల చేయనున్నట్లు కేంద్రమంత్రి ప్రకాశ్ జావడేకర్ తెలిపారు.

## గిరిజన మైనర్ బాలికలపై దారుణాలు



**బుందేల్‌ఖండ్ :** పేదరికమే ఆ బాలికలకు శాపంగా మారింది. పాఠశాలకు వెళ్లి చదువుకోవాల్సిన వారిని గనుల్లో పనిచేసేలా చేసింది. లైంగిక దోపిడికి గురయ్యేలా చేసింది. ఈ పరిస్థితి వారితల్లిదండ్రులకు కూడా తెలుసు కానీ ఏమీ చేయలేని నిస్సహాయత. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బుందేల్‌ఖండ్ ప్రాంతానికి 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిత్రకూట్‌లో సాగుతోంది ఈ దురాగతం. గిరిజన బాలికల పేదరికాన్ని అడ్డుపెట్టుకొని కొందరు ధనవంతులు ఇష్టారాజ్యంగా లైంగిక దోపిడికి పాల్పడుతున్న దీనగాథ ఇది. చిత్రకూట్ ప్రాంతంలో ఆడపిల్లలు చదువుకోవడమే చాలా అరుదు. ఒకవేళ స్కూల్‌కి వెళ్లినా 7వ తరగతే మహా ఎక్కువ. కుటుంబ పోషణ కోసం ఆ చిన్నారులు ఆ అక్రమ గనుల్లో పనిచేయాల్సిందే.. కానీ అక్కడ కూడా వారి శ్రమకు తగ్గ డబ్బులు ఇవ్వరు శ్రమదోపిడీ చేస్తారు. అంతేనా.. పేదరికాన్ని అడ్డుపెట్టుకొని వారిని లైంగికంగా దోచుకుంటారు. పొట్టకూటి కోసం ఏమీ చేయలేక బాలికలు వారి శరీరాలను 200-300 రూపాయలకు అమ్ముకోవాల్సిన దుస్థితి. భారతీయ శిక్షాస్మృతిలోని చట్టాలు, నిబంధనలేవీ చిత్రకూట్ ప్రాంతం దాకా దరిచేరవు. అక్కడి మైనర్ బాలికలు లైంగికంగా దోపిడీకి గురవుతున్నా ప్రభుత్వాలకు పట్టదు.

## గల్వాన్ మనదేనని చెప్పరేంటి?



**న్యూఢిల్లీ:** చైనాతో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. గల్వాన్ లోయ ప్రాంతంలో గతంలో ఉన్న యథాతథ స్థితి నెలకొనేలా చైనాపై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని, గల్వాల్ లోయ ప్రాంతం భారత్‌దేనని ఎందుకు స్పష్టం చేయడం లేదని మంగళవారం ఆయన ట్విట్టర్‌లో ప్రశ్నించారు. భారత జాతీయ భద్రత సలహాదారు అజిత్ ధోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి మధ్య చర్చల అనంతరం రెండు దేశాల ప్రకటనలను రాహుల్ తన పోస్ట్‌కు జతపరిచారు. గల్వాన్ లోయను చైనా ప్రకటనలో ప్రస్తావించారు కానీ, భారత విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటనలో ప్రస్తావించలేదని రాహుల్ పేర్కొన్నారు.

## కొనసాగుతున్న చైనా బలగాల ఉపసంహరణ



**లద్దాఖ్:** భారత్-చైనా సరిహద్దుల్లో వివాదాస్పద ప్రాంతాల నుంచి చైనా బలగాల ఉపసంహరణ ప్రక్రియ రెండో రోజూ కొనసాగినట్లు భారత సైనిక వర్గాలు తెలిపాయి. ఈ మేరకు తూర్పు లద్దాఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్, గల్వాన్ లోయ ప్రాంతాల నుంచి చైనా బలగాలు రెండు కిలోమీటర్ల మేర వెనక్కి వెళ్లాయని వెల్లడించాయి. అలానే గోగ్రా ప్రాంతంలో కూడా చైనా బలగాల ఉపసంహరణ ప్రక్రియ ప్రారంభమైనట్లు పేర్కొన్నాయి. భారత్ కూడా ఈ మూడు ప్రాంతాల నుంచి తన బలగాలను ఉపసంహరించినట్లు సైన్యం వెల్లడించింది. అయితే ఆయా ప్రాంతాల్లో నిఘా కొనసాగుతుందని స్పష్టంచేసింది. ఈ ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించడంపై రెండు వారాల్లో జరగనున్న సైనిక చర్చల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య జరిగిన అంగీకారం మేరకు చైనా గల్వాన్‌లోని పెట్రోలింగ్ పాయింట్ 14 నుంచి తన సామగ్రిని పూర్తిగా తొలగించింది. చైనా ఉపసంహరణను ధ్రువీకరించేందుకు భారత్ సైనిక వర్గాలు పూర్తిస్థాయిలో తనిఖీ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పాంగాంగ్ ప్రాంతంలో ఫింగర్ 4 వద్ద మాత్రం స్వల్పంగా చైనా తన బలగాలను ఉపసంహరించినట్లు సమాచారం.




# విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ వార్తలు



వై.స్.రాజాశేకర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా కోవిడ్ -19 రెడ్ జోనర్ ఏరియా లో 9 రకాల నిత్యావసర వస్తువులతో పాటు పాలు అంధ చేశాము మరియు రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం కి పూలమాల అలంకరణ చేసి కేక్ కట్ చేశాము ,కార్యకర్తలకు మరియు ప్రజలకు స్వీట్స్ పంచము .రాజశేఖర్ రెడ్డి గారికి జోహార్లు పలుకుతూ నినాదాలు చేశారు.

–వార్తావళి, అయ్యన్నపేట, విజయనగరం.



దివంగత నేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ, శాసన సభ్యులు శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి తదితరులు

–వార్తావళి, విజయనగరం.

## ప్రభుత్వ భవనాలకు స్థలాలు తక్షణమే సేకరించాలి

### రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయనగరం, వార్తావళి, జూలై 8 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భరోసా కేంద్రాలను, వై.ఎస్.ఆర్. వెల్నెస్ కేంద్రాలను, (హెల్త్ క్లీనిక్స్) గ్రామ సచివాలయాలు, అంగన్వాడి కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేయాలని రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో మంత్రి నాడు–నేడు పనులు, ఇసుక సరఫరా, తదితర అంశాల పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన స్థల సేకరణ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నిధుల కొరత లేదని, స్థలం ఉన్న చోట పనులను వెంటనే ప్రారంబించాలని అన్నారు. సిమెంట్, ఇసుక, సిబ్బంది కొరత ఉందని పంచాయతి రాజ్ ఎస్.ఈ మంత్రి దృష్టికి తీసుకు రాగా సిమెంట్ కోసం పై అధికారులతో మట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ నిర్మాణాలకు ఆటంకం కలగకుండా చూడాలని టెలి ఫోన్ ద్వారా కోరారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు కోలగట్ల వీర భద్ర స్వామి, సంయుక్త కలెక్టర్ డా. జి.సి. కిషోర్ కుమార్, సంయుక్త కలెక్టర్ (ఆసరా) కూర్మనాద్, జిల్లా రెవిన్యూ అధికారి జే. వెంకట రావు, ఎస్.ఈ.బి అదనపు ఎస్.పి శ్రీదేవి రావు, డుమా పి డి నాగేశ్వర రావు, పంచాయతి రాజ్ ఎస్.ఈ. విజయ్ కుమార్, మున్సిపల్ కమీషనర్ వర్మ, మైన్స్ డి.డి. పూర్ణ చంద్ర రావు పాల్గొన్నారు.

## ప్రజల్లో క్రమశిక్షణ అవసరం

**శ్రీకాకుళం, వార్తావళి, జూలై 8:** కరోనా నివారణలో ప్రజల్లో క్రమశిక్షణ ఆవశ్యకత ఉందని జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించాలని కోరారు. కరోనా వ్యాప్తి నివారణకు జిల్లాలో మొట్ట మొదటి రోజు నుండి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలో కరోనా కేసులు పెరుగుదల అధికంగా ఉందని పేర్కొన్నారు. ప్రజలు క్రమశిక్షణతో కరోనా నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలని, వ్యక్తుల మధ్య దూరం పాటించాలని, సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఇంట్లో ఉన్న పెద్ద వాళ్లను, చిన్నపిల్లలను కాపాడుకోవాలనే దృక్పథం ఉండాలని అన్నారు. శ్రీకాకుళంలో సామాజిక వ్యాప్తి ప్రారంభమైందని పేర్కొంటూ 8 కేసులు పట్నంలో వచ్చాయని ఏవిధంగా వచ్చాయనే వివరాలు పూర్తిగా తెలియరాలేదని పేర్కొన్నారు. అరసవెల్లి, ఆదివారం పేట, బలగ, హయత్ నగర్ తదితర ప్రాంతాల్లో కంటైన్మెంట్ జోన్లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రణస్థలం ప్రాంతంలో టైర్ల పేచీల దుకాణం లో పనిచేసే వ్యక్తికి వచ్చిందని, శ్రీకాకుళంలో పుస్తకాలు దుకాణం, వస్త్ర దుకాణాలలో పనిచేస్తున్న వారికి వచ్చిందని, సంతకవిటిలో హెూటల్ లో పనిచేస్తున్న వారికి వచ్చిందని వీటన్నిటినీ పరిశీలించిన దృష్ట్యా దుకాణాల ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి జరుగుతున్నట్లు తెలుస్తుంది అని చెప్పారు. కరోనా లక్షణాలు ఉన్న వ్యక్తులు ముందుకు రావాలని అటువంటి వారిని ప్రతి ఒక్కరు అభినందించాలని చెప్పారు. 80 శాతం మంది ఇంట్లోనే ఉంటూ చికిత్స పొంది నయం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో రెండవ కోవిడ్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారు నేరుగా ఎవరికి తెలియకుండా ఇంట్లో కి వెళ్తున్న సంఘటనలు జరుగుతున్నాయని అటువంటి వారి వివరాలు తెలియజేయడం లేదని చెప్పారు. బయటి నుండి వచ్చిన వారి వివరాలు విధిగా తెలియజేయాలని తద్వారా కేసులను త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందని చెప్పారు. జిల్లాకు తెలంగాణ నుండి ప్రతిరోజూ మూడు నుండి నాలుగు వందల మంది వస్తున్నారని కలెక్టర్ చెప్పారు. అత్యవసరం అయితే రావాలని, అవసరం లేనివారు రావడం రిస్కుతో కూడిన వ్యహారమని అన్నారు. బయటి నుండి వచ్చిన వారి వివరాలు అందించడం లేదని ఇది బాధాకరమని చెప్పారు. పలాసలో వాలంటీర్ గా వ్యాపారస్తులు ముందుకు వచ్చి లాక్ డౌన్ పెట్టుకున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలు అవసరం ఉన్నప్పుడు మాత్రమే బయటకు రావాలని ఆయన సూచించారు ఇంట్లో ఉంటూ సురక్షితంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## పోలీసు సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు పాటించండి

### విజయనగరం జిల్లా ఎస్పీ బి. రాజకుమారి

**విజయనగరం, వార్తావళి, జూలై 8 :** విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి, ఐపిఎస్ విజయనగరం సబ్ డివిజను పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి మాట్లాడుతూ – జిల్లాలో పని చేస్తున్న పోలీసు సిబ్బందికి కరోనా సోకకుండా అన్ని జాగ్రత్తలను వారి సంక్షేమానికి తీసుకోవాల్సిందిగా అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. కరోనా జాగ్రత్తలను గురించి పోలీసు స్టేషనులో సిబ్బందికి వివరించాలని, బెటాడిన్ ద్రావణాన్ని, నీటిలో కలిపి ఉదయం, మధ్యాహ్నం, రాత్రి తగిన మోతాదులో నోటిలో వేసుకొని, పుక్కిళ్ళించాలన్నారు. విధుల నుండి ఇంటికి వెళ్ళిన తరువాత ఆవిరి పట్టాలని, వేడి నీరును మాత్రమే త్రాగాలన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రతీ పోలీసు స్టేషనుల్లోను హాట్ వాటర్ డిస్పెన్సర్లును ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు వాహనాలను ఎప్పటికప్పుడు శానిటైజ్ చేయాలని, వాహనాలు దిగి ఎక్కడకు వెళ్లవద్దని సూచించారు. పెండింగులో ఉన్న అన్ని డిపిఓ రిఫరెన్సులను, స్పందన పిటీషన్లును త్వరితగతిన విచారణ పూర్తి చేసి, రిపోర్టులను పంపాలన్నారు. తీవ్రమైన నేరాల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని, సాక్షుల విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని, కేసుల్లో సాక్ష్యాలుగా ఉపయోగపడే వస్తువులను పరీక్షల నిమిత్తం ఆర్ఎస్ఎల్ కు పంపి, నివేదికలను త్వరితగతిన పొంది, అభియోగ పత్రాలను కోర్టుల్లో నిర్దిష్ట సమయాల్లోగా దాఖలు చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో విజయనగరం డిఎస్పీ పి. వీరాంజనేయ రెడ్డి, ఎస్సీ మరియు ఎస్టీ సెల్ డిఎస్పీ బి. మోహనరావు, ట్రైనీ డిఎస్పీ సుభాష్, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, ఎస్బీ సిఐలు వి.వి. అప్పారావు, జి. రాంబాబు, ఎన్. శ్రీనివాసరావు, సిఐలు వైవిసిఎం ఎర్రంనాయుడు, డి. శ్రీహరిరాజు, టి.ఎస్. మంగవేణి, జి. గోవిందరావు, శ్రీనివాసరావు, శ్రీధర్, బి. వెంకటరావు, సుభద్రమ్మ, టి.వి. తిరుపతిరావు, న్యాయ సలహాదారులు వై. పరశురాం, డిపిఓ ఎఓ జి. వెంకట రమణ మరియు వివిధ పోలీసు స్టేషన్లుకు చెందిన ఎస్ ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



విజయనగరం 2వ పట్టణ పీఎస్‌లో పనిచేస్తున్న పోలీసు సిబ్బందికి జూలై 8న జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు కరోనా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా బెతాడిన్ సిరఫ్ లను అందజేశారు. –వార్తావళి, విజయనగరం.



కలెక్టరేట్ లో జరిగిన రైతు దినోత్సవంలో పాల్గొన్న మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.హరి జవహర్ లాల్, జేసీ కిశోర్ కుమార్, ఇతర అధికారులు.

–వార్తావళి, విజయనగరం.



రైతు దినోత్సవం సందర్బగంగా మత్స్యకారులకు కెసిసి కార్డులు పంపిణీ చేసిన మంత్రి బొత్స సత్యనారాయణ.

–వార్తావళి, విజయనగరం.

## గొప్ప దార్శనికుడు వైయస్సార్



**విజయనగరం, వార్తావళి, జూలై 8 :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి గొప్ప దార్శనికుడు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం పట్టణ పార్టీ అధ్యక్షులు ఆసాపు వేణు అన్నారు. బుధవారం నాడు డాక్టర్ వైయస్ఆర్ 71 వ జన్మదినం పురస్కరించుకొని నగరపాలక కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతి రోజున రైతు దినోత్సవాన్ని నిర్వహించడం ముదావహం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ రెడ్డి గురుమూర్తి, గుజ్జల నారాయణరావు, భోగాపుర పూ రవిచంద్ర, నామాల సర్వేశ్వరరావు, బలివాడ రాజేంద్రప్రసాద్, గుండా వీరభద్రయ్య, సోమేశ్, గణపతి, రమణ ప్రసాద్, దాసరి శ్రీను లతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్‌కు ఘన నివాళులు



**విజయనగరం, వార్తావళి, జూలై 8 :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకున్నారని రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. బుధవారం నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 71 వ జన్మదినం పురస్కరించుకొని విజయనగరం పట్టణంలో వైయస్సార్ సర్కిల్ వద్ద విజయనగరం నియోజకవర్గ శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి నేతృత్వంలో జరిగిన జన్మదిన వేడుకలులో మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా మంత్రి బొత్స సత్యనారాయణ, నియోజకవర్గ శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఆసాపు వేణులు వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా వైయస్సార్ ఉన్నారనే ధైర్యం ప్రజల్లో ఉండేదన్నారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. ఎన్నో కోట్ల రూపాయల విలువైన సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు వైయస్సార్ జన్మదినం పురస్కరించుకొని స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్ వి వి రాజేష్, డాక్టర్ వి ఎస్ ప్రసాద్, ముద్దాడ మధు, కె తవిటి రాజు, కనకల ప్రసాదరావు, విజయ శంకర దుబే, ఎఎంసి వైస్ చైర్మన్ రెడ్డి గురుమూర్తి, గుజ్జల నారాయణరావు, బాల బ్రహ్మ రెడ్డి, సత్త ర వు శంకర్రావు, కనకల కృష్ణ తో పాటు నగరంలోని 50 డివిజన్ ల నుంచి పోటీ చేస్తున్న వైఎస్ఆర్ సీపీ అభ్యర్థులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో మధ్యాహ్నం వరకే షాపులు తెరవాలి



**నర్సీపట్నం, వార్తావళి, జూలై 8 :** కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట వరకు మాత్రమే షాపులు తెరిచి ఉంచాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి ఆదేశించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి, ఆర్ డి ఓ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీనికి షాపుల యజమానులు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.




వైఎస్ఆర్ జిల్లాలో... బుధవారం ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి వైయస్. జగన్.అనంతరం ఆర్జీయుకేటిలో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల శిలాఫలకాలను ఆవిష్కరించిన సీఎం వైయస్ జగన్.

## రైతన్నల కోసమే రైతు భరోసా కేంద్రాలు: జిల్లా కలెక్టర్ జె.నివాస్




**శ్రీకాకుళం, వార్తావళి, జూలై 8:** రైతన్నల కుటుంబాలలో సౌభాగ్యం వెల్లివిరియడానికే రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటుచేసినట్లు జిల్లా కలెక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 10,641 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేస్తే అందులో 820 రైతు భరోసా కేంద్రాలను జిల్లాలో ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. దివంగతనేత డా. వై.యస్.రాజశేఖరరెడ్డి 71వ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమం బుధవారం ఉదయం శ్రీకాకుళం రూరల్ మండలం భైరి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం భైరి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుల కుటుంబాలలో సౌభాగ్యం నింపడానికే రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటుచేసిందని చెప్పారు. అపరభగీరథుడుగా పేరుగాంచిన దివంగతనేత వై.యస్.ఆర్ రైతుల పక్షపాతి అని, రైతన్నల కోసం, వారి అభ్యున్నతికోసం నిరంతరం కృషిచేసే వారన్నారు. అటువంటి మహనీయుని జన్మదినాన్ని రైతు దినోత్సవంగా జరిపేందుకు ప్రభుత్వం సంకల్పించిదన్నారు. తండ్రి బాటలోనే మన ముఖ్యమంత్రి పయనిస్తూ, రైతుల జీవితాల్లో ఆనందాన్ని అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారని చెప్పారు. అందులో భాగంగానే రైతు భరోసా క్రింద రైతులకు ఆర్థిక ప్రయోజనం, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు అని గుర్తుచేసారు. రైతులే దేశానికి వెన్నుముకని, రైతు బాగుంటేనే మనందరం బాగుంటామని భావించి, రైతు నష్టాల బాట నుండి లాభాల వైపు వారి జీవితాలు పయనించాలనేది ముఖ్యమంత్రి తపన అని కొనియాడారు. అందుకోసమే రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అతితక్కువ కాలంలోనే ప్రవేశపెట్టారని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వ్యవసాయానికి అవసరమైన సమాచారాన్ని అందజేయడంతో పాటు సకాలంలో విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు సైతం అందించి రైతు ముంగిటకే వ్యవసాయ సేవలు అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రైతు దినోత్సవం రోజున దేశానికి అన్నం పెట్టె రైతున్నలను సత్కరించుకోవడం జరుగుతుందని చెప్పారు. 2019–20 సం.లో వై.యస్.ఆర్ రైతు భరోసా పిఎం కిసాన్ క్రింద జిల్లాలో 46 లక్షల 69 వేల మంది కుటుంబాలకు రూ.6,534.07 కోట్లు పెట్టుబడి సాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. 2018–19 ఆర్థిక సం.రంలోని వై.యస్.ఆర్ ఉచిత పంటల భీమా బకాయిల మొత్తాన్ని గత మాసంలో చెల్లించడం జరిగిందన్నారు. దీని ద్వారా 5.94 లక్షల మంది రైతులకు లబ్ధిచేకూరిందని చెప్పారు. 2019 ఖరీఫ్ లో రైతుల ప్రీమియం రూ.689.25 కోట్లతో పాటు రాష్ట్ర వాటాగా రూ.766.09 కోట్లతో కలిపి మొత్తం రూ.1455.34 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్న సంగతిని కలెక్టర్ గుర్తుచేసారు. 2019–20 రబీలో ఒక్క పైసా ప్రీమియం చెల్లింపు లేకుండా బీమా చేసిన 23.17 లక్షల హెక్టార్ల పంట విస్తీర్ణం మొత్తాన్ని ఇ-క్రాప్ నమోదు ద్వారా 33.04 లక్షల మంది రైతులకు బీమా రక్షణ కల్పించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని 1,71,857 మంది రైతులకు 65,691 క్వింటాళ్ల వరి విత్తనాలను రూ.6.56 కోట్ల సబ్సిడీతో, అలాగే 1,688 క్వింటాళ్ల పెసర విత్తనాలను రూ.6.56 కోట్ల సబ్సిడీతో పంపిణీ చేసామని చెప్పారు. 67,874 మంది రైతులకు రూ.54.54 కోట్ల పెట్టుబడి రాయితీ నేరుగా రైతుల ఖాతాల్లోకి జమచేయడం జరిగిందన్నారు. ఉద్యానవన పంటల్లో నష్టపోయిన 40,663 మంది రైతులకు రూ.37.54 కోట్ల పంట నష్టపరిహారాన్ని చెల్లించామని తెలిపారు. 2020 ఖరీఫ్ లో రూ.168.57 కోట్ల రాయితీతో 6.58 లక్షల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను 12.22 లక్షల మంది రైతులకు పంపిణీచేసామని కలెక్టర్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉప సంచాలకులు రాబార్ట్ పాల్, సహాయ సంచాలకులు ఆర్.రవిప్రకాశ్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రైతన్నకు అండగా జగనన్న ప్రభుత్వం

### రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్



**శ్రీకాకుళం, వార్తావళి, జూలై 8 :** రాష్ట్రంలోని రైతులందరి సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ కొనియాడారు. దేశానికి, రాష్ట్రానికి రైతే వెన్నుముక అని, అటువంటి రైతులు, రైతుకూలీలు ఆనందంగా ఉండలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి చెప్పారు. 63 శాతం మంది రైతులు, రైతుకూలీలు రాష్ట్రంలో ఉన్నారని, వారి సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని తెలిపారు. అపర భగీరథుడు, నిత్యం రైతుల కోసం, పేద ప్రజలకోసం ఆలోచించే దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి జన్మదినాన్ని రైతు దినోత్సవంగా జరపాలని అఖండ మెజారిటీతో ప్రజలు గెలిపించిన ఈ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర రెడ్డి 71వ జన్మదినోత్సవం సందర్భంగా పోలాకి మండలం మబగాం గ్రామంలో రైతు దినోత్సవ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. తొలుత వై.యస్.చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలతో రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికై సమర్థవంతమైన పరిపాలనను అందించిన మహానాయకుడు డా.వై.యస్.రాజ శేఖరరెడ్డి అని కొనియాడారు. డా.వై.యస్.ఆర్ ప్రజానాయకుడని,ఆరాధ్యదైవమని, ఆయన మరణం రాష్ట్ర ప్రజానీకానికి తీరనిలోటు అని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలని మంత్రి తెలిపారు. ఆ మహానేత లోటును పూడ్చేవిధంగా ఆయన వారసులుగా మన ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి మరింత పటిష్టమైన నాయకత్వాన్ని రాష్ట్రానికి అందించడం జరుగుతుందని తెలిపారు. మన ముఖ్యమంత్రి నాయకత్వంలో అతిత్వరలోనే ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతూ సర్వతోముఖాభివృద్ధి సాధించి విజయపథంలో ముందుకు వెళ్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలాస శాసనసభ్యులు డా. సీదిరి అప్పలరాజు, డి.సి.యం.యస్.ఛైర్మన్ పిరియా సాయిరాజ్, దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్, డా.ధర్మాన కృష్ణ చైతన్య, నర్తు రామారావు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పెట్రో దరువు

కేవలం ఒక్క రోజు మినహా గత మూడు వారాలుగా అదే పనిగా పైపైకి పోతున్న పెట్రో ధరలు దేశ పౌరుల్ని హడలెత్తిస్తున్నాయి. కరోనా వైరస్ మహమ్మారి కారణంగా వరస లాక్‌డౌన్‌లు, ఆ తర్వాత కూడా కొనసాగుతున్న అనేక రకాల ఆంక్షలతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించిపోవడంతో సొంత వాహనాల దుమ్ము దులిపి బయటకు తీయడం మొదలు పెట్టారు. ఇదే అదునుగా చమురు సంస్థలు నిలువుదోపిడీకి దిగుతున్నాయి. ఈ నెల 7 నుంచి రోజూ ధరల్ని పెంచడం రివాజుగా పెట్టుకున్నాయి. ఒక్కరోజు ఎందుకో అవి కనికరించాయి. ధరల పెంపు ప్రక్రియకు ఇక బ్రేకు పడినట్టేనని అందరూ ఊపిరిపీల్చుకున్నారు. 24 గంటలు గడవ కుండానే మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. ఈ పెరుగుదల ఎంత వింతగా వుందంటే లీటర్ పెట్రోల్‌కన్నా లీటర్ డీజిల్ ధరే ఇప్పుడు అధికంగావుంది! లాక్‌డౌన్ కాలంలో తమకొచ్చిన నష్టాలను పూడ్చుకోవడానికి మొదటి పదిరోజులూ చమురు సంస్థలు ధరల్ని పెంచాయి. అటు తర్వాత కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం పెంచడంతో ఆ భారాన్ని చమురు సంస్థలు వినియోగదారులకు బదిలీ చేయడం మొదలుపెట్టాయి. పర్యవసానంగా పెట్రో ధరలు యధేచ్ఛగా పెరుగుతున్నాయి. లాక్‌డౌన్ సమయంలో పెట్రోల్, డీజిల్ వినియోగం 66 శాతం పడి పోయిందన్నది వాస్తవం. అయితే లాక్‌డౌన్ వల్ల నష్టపోయింది చమురు సంస్థలు ఒక్కటే కాదు. దేశంలో అన్ని రంగాలూ, సంస్థలూ తీవ్రంగా దెబ్బతిన్నాయి. వాటిపై ఆధారపడే కోట్లాదిమంది కూలీలు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు కూడా ఎనలేని నష్టాన్ని చవిచూస్తున్నారు. తమ కొచ్చిన కష్టాల నుంచి వారింకా కోలుకోలేదు. ఇప్పట్లో కోలుకునే అవకాశం కూడా లేదు. ఇంతగా అగచాట్లు పడుతున్నవారిపై రోజూ ధరల దరువు వేయడం ఎంతవరకూ సమంజమన్న స్పృహ కూడా ఎవరికీ లేకుండా పోయింది. పెట్రో ధరలపై విధిస్తున్న నియంత్రణ వల్ల చమురు సంస్థలకు ప్రభుత్వాలు భారీగా చెల్లించాల్సి వస్తున్నదని, దీన్ని తొలగించదల్చుకున్నామని 2002లో తొలిసారి వాజపేయి నేతృత్వంలోని అప్పటి ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రకటించింది. దాని ప్రకారం అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల కదలికలకు అనుగుణంగా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలుండాలి. అయితే దీన్ని గట్టిగా వ్యతిరేకించిన కాంగ్రెస్...తన నేతృత్వంలో 2004లో యూపీఏ ప్రభుత్వం ఏర్పడగానే తిరిగి నియంత్రణ విధానాన్ని తీసుకొచ్చింది. కానీ 2010లో పెట్రోల్ ధరలపై మాత్రం నియంత్రణ తొలగించింది. 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్‌డీఏ అధికారంలోకొచ్చాక డీజిల్ ధరలపై వున్న నియంత్రణ కూడా పోయింది. వాస్తవానికి ఇలా నియంత్రణ తొలగించడం వల్ల ఇప్పుడున్న పరిస్థితుల్లో అయితే వినియోగదారులు లాభపడాలి. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఎప్పుడూ లేనంత తక్కువగా వున్నాయి. నిరుడు డిసెంబర్ నుంచి అంతర్జాతీయ మార్కెట్‌లో ఆ ధరలు క్షీణించడం మొదలుపెట్టాయి. మొన్న మార్చిలో రష్యాకూ, సౌదీ అరేబియా నేతృత్వంలోని చమురు దేశాల కూటమి ఒపెక్ కూ మధ్య వచ్చిన విభేదాల వల్ల అవి మరింత పతనమయ్యాయి. ఆ తర్వాత కాలంలో కరోనా వైరస్‌తో ప్రపంచ దేశాలన్నీ లాక్‌డౌన్‌లో ఉండటంవల్ల ఏర్పడ్డ సంక్షోభంతో డిమాండ్ పడిపోయి పతనమవుతున్నాయి. ఈ పతనావస్థ సోమవారం కూడా కొనసాగింది. బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్ 40 డాలర్లుంది. అమెరికా ఉత్పత్తి చేసే ముడి చమురు బ్యారెల్ ధర 37.77 డాలర్ల వద్ద నిలిచిపోయింది. అయితే చమురు ధరల్ని డాలర్ రేటుతో పాటు మరికొన్ని అంశాలు ప్రభావితం చేస్తాయి. మనం కొనుగోలు చేసే ముడి చమురుకు డాలర్లలో చెల్లించాల్సి వుంటుంది గనుక డాలర్ రేటు అధికంగా వున్నప్పుడు ముడి చమురు ధర తగ్గడం వల్ల కలిగే లాభం ఆవిరయ్యే మాట నిజమే. అలాగే చమురు శుద్ధి ప్రక్రియ, దేశంలోని వివిధ ప్రాంతాలకు పెట్రోల్, డీజిల్, కిరోసిన్ పంపిణీ వగైరాలకు అదనంగా ఖర్చవుతుంది. కానీ వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకున్నాక సైతం తగ్గాల్సిన పెట్రో ధరలు కూడా కేంద్రం విధిస్తున్న సుంకాల కారణంగా పైపైకి పోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినప్పుడల్లా తమకు అంతక్రితం ఏర్పడ్డ నష్టాలను పూడ్చుకోవడానికి వచ్చిన అవకాశంగా అటు చమురు సంస్థలూ, ఇటు కేంద్ర ప్రభుత్వమూ భావిస్తున్నాయి. వీటికితోడు రాష్ట్రాల స్థాయిలో విధిస్తున్న పన్నులు సరేసరి. ఆదాయానికీ, వ్యయానికీ మధ్య వుండే ద్రవ్యలోటు జీడీపీలో 3.5 శాతం మించరాదన్నది కేంద్ర ప్రభుత్వ సంకల్పం. కరోనా వైరస్ బీభత్సం పర్యవసానంగా రాబడి గణనీయంగా పడిపోవడం... ఉద్దీపన ప్యాకేజీల కింద అదనంగా ఖర్చుపెట్టాల్సిరావడం వంటి కారణాల వల్ల ఆ సంకల్పానికి చిల్లుపడే ప్రమాదం వచ్చిపడింది. పర్యవసానంగా ద్రవ్యలోటు ఈసారి 7 శాతం వరకూ ఉండొచ్చన్నది నిపుణుల అంచనా. అది ఏమేరకు తగ్గించుకోగలమన్నదానిపైనే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇతరత్రా ఆదాయాలన్నీ పడిపోయిన నేపథ్యంలో ఉన్నంతలో చమురు వినియోగం ద్వారానే లోటు పూడ్చుకోవడం సాధ్యమన్న నిర్ణయానికొచ్చింది. కనుకనే అంత ర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా మన దేశంలో పెట్రో ధరలు మండిపోతున్నాయి. ప్రపంచ మార్కెట్‌లో అధిక ధరలున్నప్పుడు సబ్సిడీల యుగానికి కాలం చెల్లిందని మాట్లాడటం... అవి తగ్గినప్పుడు సుంకాల పేరుతో భారీగా వడ్డిస్తూ ఆ లాభాన్ని వినియోగదారులకు దక్కకుండా చేయడం కేంద్రంలో ఎవరున్నా చేస్తున్న పనే. పెట్రో ధరల పెంపువల్ల ద్రవ్యోల్బణం విజృంభించి, నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతుంటే సామాన్యులు నిస్సహాయంగా వుండిపోతున్నారు. దీన్నంతటినీ మౌనంగా భరిస్తున్నారు. ఈ పరిస్థితి మారాలి. పెట్రో ధరలపై ఇప్పుడనుసరిస్తున్న విధానాలు మార్చాలి.

## చరిత్రలో జులై 9

# గుమ్మడి వేంకటేశ్వరరావు జయంతి



**అర్జెంటీనా జాతీయ దినోత్సవం**

**1875 : బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ స్థాపించబడింది.**

**1918 : భారతీయ తత్త్వవేత్త ఉప్పులూరి గోపాలకృష్ణ మూర్తి జననం (మ.2007).**

**1920 : భారత కమ్యూనిష్టు పార్టీ నేత తమ్మారెడ్డి సత్యనారాయణ జననం.**

**1925 : భారతీయ సినిమా దర్శకుడు, నిర్మాత మరియు నటుడు గురుదత్ జననం(మ.1964).**

**1927 : తెలుగు సినిమా నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు జననం (మ.2010).**

**1966 : ప్రముఖ శాస్త్రీయ సంగీత మరియు సినీ గాయకుడు ఉన్ని కృష్ణన్ జననం.(చిత్రంలో)**

**1969 : భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు వెంకటపతి రాజు జననం.**

**1969 : భారత వన్యప్రాణి బోర్డు, పులి ని జాతీయ జంతువుగా ప్రకటించింది**

తెలుగు సినిమా రంగములో గుమ్మడిగా ప్రసిద్ధి చెందిన గుమ్మడి వెంకటేశ్వరరావు (జూలై 9, 1927 –జనవరి 26, 2010) తెలుగు చలనచిత్రరంగంలో ఐదు దశాబ్దాలకు పైగా నటించాడు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బహూకరించే రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత. ఇతను 500కు పైగా సినిమాలలో విభిన్న తరహా పాత్రలు పోషించా డు. చలనచిత్ర రంగానికి ఇతను చేసిన సేవలను గుర్తిస్తూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల యము కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. గుమ్మడి పౌరాణిక చిత్రాలు, సాంఘిక చిత్రాలు, జానపద చిత్రాలు, చారిత్రక చిత్రాలు ఇలా అన్ని రకాలైన సినిమాల్లో తండ్రిగా, అన్నగా, తాతగా పలు పాత్రల్లో నటించాడు. అన్ని రకాల వేషాలు ధరించినా సాత్విక వేషాలలో ప్రేక్షకులను మెప్పించాడు. అయన తన పూర్తి పేరుతో కంటే ఇంటి పేరైన గుమ్మడి పేరుతోనే తెలుగు ప్రేక్షకుల మనసులో నిలిచి పోయాడు. ఎన్ టి ఆర్‌తో నటించిన తోడు దొంగలు (1954), మహామంత్రి తిమ్మరుసు (1962) సినిమాలు గుమ్మడికి బాగా గుర్తింపునిచ్చాయి. రాష్ట్రపతి బహమతి మొదటిదానికి రాగా, రెండవదానికి జాతీయ స్థాయిలో ఉత్తమ సహ నటుడుగా ఎంపికయ్యాడు. మాయా బజార్ (1957), మా ఇంటి మహాలక్ష్మి (1959), కులదైవం (1960), కుల గోత్రాలు (1962), జ్యోతి (1977), నెలవంక (1981), మరో మలుపు (1982),ఏకలవ్య (1982), ఈ చరిత్ర ఏ సిరాతో? (1982), గాజు బొమ్మలు (1983), పెళ్ళి పుస్తకం (1991) గుమ్మడికి పేరుతెచ్చిన సినిమాలలో కొన్ని. తెలుగు విశ్వవిద్యాలయం మహామంత్రి తిమ్మరుసు (1962) లో కథానాయకుడి పాత్రకు జీవం పోసిన గుమ్మడిని గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. జాతీయ సినిమా బహుమతులకు న్యాయనిర్ణేతగా మూడు సార్లు, రెండు సార్లు నంది బహుమతుల సంఘం సభ్యునిగా, రెండు సార్లు నంది బహుమతుల సంఘం అధ్యక్షునిగా పనిచేశాడు. ఎన్టిఆర్ అవార్డు, రఘుపతి వెంకయ్య అవార్డు న్యాయ నిర్ణేతగా వ్యవహరించాడు. అతను తనజీవిత చరిత్ర తీపిగుర్తులు చేదు జ్ఞాపకాలు అన్న పేరుతో రచించాడు. అతనుకిద్దరు (1995) లో ఆరోగ్యం సరిగాలేక గొంతు సరిగా పనిచేయనప్పుడు, ఇతరుల గొంతు వాడటంఇష్టం లేక నటించటం మానుకున్నాడు. మరల జగద్గురు శ్రీ కాశినాయన చరిత్ర (2008)లో అతను వయస్సు, గొంతు సరిపోతుంది కాబట్టి నటించాడు గుమ్మడి సినీప్రవేశం అదృష్ట దీపుడు (1950) సినిమాతో జరిగింది. రెండవ చిత్రం నవ్వితే నవరత్నాలు మూడవ చిత్రం పేరంటాలు, నాలుగవ చిత్రం ప్రతిజ్ఞ వీటన్నింటిలో చిన్న చిన్న పాత్రలు మాత్రమే లభించాయి. తదుపరి, అవకాశాలు లేవని, తిరిగి వెళ్ళాలని భావించిన సమయంలో, ఎన్.టి. రామారావుతో కలిగిన పరిచయం వలన అతను గుమ్మడి వెంకటేశ్వరరావును తిరిగి వెళ్ళవద్దని, తన స్వంత చిత్రంలో మంచి పాత్ర ఇస్తానని వాగ్దానం చేసాడు. గుమ్మడి ఎస్.ఎస్.ఎల్.సి మంచి మార్కులతో ఉత్తీర్ణుడు అయ్యాడు. తన తరువాత విద్యాభ్యాసం గుంటూరు హిందూ కాలేజిలో సాగించాలని ఎంతో అభిలషించినా పెద్దవారు మాత్రం అతనుకు ముందున్న కమ్యూనిష్టు ఆసక్తిని తలచి దారితప్పి వ్యవహరిస్తాడని భావించి ఉన్నత విద్యకు అంగీకరించక వివాహ ప్రయత్నాలు మొదలు పెట్టారు. అప్పటికి అతను వయస్సు 17 సంవత్సరాలు కావడం విశేషం. పెద్దల వివాహప్రయత్నాన్ని వద్దని వారించగలిగిన వయస్సు కాని, మానసిక పరిపక్వత కాని లేని ఆ వయస్సులో, అతను వివాహం 1944లో పెద్దల సమక్షంలో నాయనమ్మకు అమ్మమ్మ అయిన 103 సంవత్సరాల వృద్ధురాలు, నాయనమ్మ, అమ్మమ్మ వంటి పెద్దల ఆశీర్వచనంతో లక్ష్మీ సరస్వతితో జరిగింది. గుమ్మడిని తను కుమారుడిగా భావించిన అతను అత్త, వివాహానంతరం అతను విద్యాభిలాషను గమనించి గుంటూరు హిందూ కాలేజ్‌లో ఉన్నత విద్యాభ్యాసానికి సహకరించింది. అత్త సహకారంతో గుంటూరు హిందూకాలేజ్‌లో ఇంటర్ వరకు (1944–1946) చదువు సాగింది. అతను సహవిద్యార్థిప్రముఖ చలనచిత్ర నటి సీనియర్ శ్రీరంజని కుమారుడైన ఎమ్. మల్లికార్జునసాహచర్యంతో అతనులో కలిగిన విపరీత చలనచిత్ర మోహం వలన, ఇంటర్ పరీక్షలో అపజయం ఎదురైంది. ఈ అపజయంతో అవకాశం లభించిన పెద్దలు, అతనును వెనుకకు పిలిచి వ్యవసాయపు పనులను అప్పగించారు. అంతటితో అతను విద్యార్థిజీవితం ఒక ముగింపుకు వచ్చింది. గుమ్మడి వెంకటేశ్వరరావు రంగస్థల జీవితం యాదృచ్ఛికంగా జరిగింది. అతను ఎనిమిదవ తరగతి చదువుతున్న రోజులలోనే ఉపాధ్యాయుని ఆదేశంతో పేదరైతు అన్న నాటకంలో వయోవృద్ధుడైన పేద రైతుగా నటించాడు.

# బంగారు పలక



కృపానందుడు అనే జమీందారు ఉండేవాడు. అతను మిక్కిలి ధనవంతుడు. కృపానందుడికి చాలాకాలంవరకు సంతానం కలగలేదు. అందుకోసం ఎన్నో పూజలు, వ్రతాలు చేశాడు. చివరకు ఎంతోకాలం తర్వాత అతనికి ఒక పుత్రుడు జన్మించాడు. ఆ బాలుడికి యశస్వి అని నామకరణం చేసి అల్లారు ముద్దుగా పెంచ సాగాడు. ఒకనాడు. బాలుడికి అక్షరాభ్యాసం చేయ సంకల్పించి, స్వర్ణకారుడిని పిలిపించాడు కృపానందుడు. చుట్టూ వజ్రాలు పొదిగిన అత్యంత ఖరీదైన వెండిపలక, నవరత్న ఖచితమైన బంగారు బలపం తయారుచేసి తీసుకురావలసిందిగా ఆదేశించాడు. స్వర్ణకారుడు ధగధగలాడిపోయే బంగారు పలక, వెండి బలపం తయారుచేసి తీసుకువచ్చాడు. జమీందారు బాలుడిని అక్షరాభ్యాసానికి సిద్ధం చేసి వెండిపలక మీద బంగారు బలపంతో దిద్దించబోగా ఒక్క అక్షరం కూడా పడలేదు. దాంతో బాలుడు ఏడవడం మొదలు పెట్టాడు. బాలుడిని బుజ్జగించడం కోసం కృపా నందుడు అతడిని గుర్రంబండిమీద పురవీధు లలోకి వ్యాహ్యాళికి తీసుకువెళ్లాడు. ఒక చెట్టుకింద కొందరు పేదబాలురు కూర్చుని రాతి పలకమీద సున్నపురాయి బల పంతో అక్షరాలు దిద్దుకుంటున్నారు. అది చూడగానే యశస్వి తనకు కూడా అలాంటి పలక, బలపం కావాలని మారాం చేశాడు. కృపానందుడు వెంటనే సేవకుడిని పంపి అలాంటి పలక, బలపం తెప్పించాడు. బాలుడు ఎంతో సంబరపడిపోతూ పలక మీద బలపంతో చిన్న చిన్న గీతలు గీస్తూ ఆనం దించాడు. కుమారుని సంబరం చూసి జమీందారు కూడా ఎంతో సంతోషించాడు. మర్నాడు ఆ రాతి పలక మీద సన్నపురాయి బలపంతో బాలుడికి అక్షరాలు దిద్దించాడు.

**నీతి: తేనెతో దాహం తీరదు. చిన్న వస్తువులు కావాల్సిన చోట అవే వాడాలి.**

# మంధర దుర్బోధ- కాలనాగైన కైక

(నిన్నటితరువాయి)



"నువ్వు గీసిన గీత మహారాజు దాటడనుకున్నావుకాని, దాటేశాడే తల్లీ. కొంపముంచేశాడు." అంది మంధర. అర్థం కాలేదు కైకకు. మహారాజు మీదే మాటల్ని ఎక్కుపెడుతోంది మంధర. ఏమైంది దీనికి అనుకుందామె."ఏమైందే నీకు? మహారాజును ఎందుకు అంతంత మాటలంటున్నావు?" అడిగింది కైక."అనక, నెత్తిన పెట్టుకోమంటావా? అయి పోయిందే తల్లీ, అంతా అయిపోయింది. నీకు చెడుకాలం దాపురించింది. నువ్విక ఎంతోకాలం ఈ అంతఃపురంలో ఉండలేవు." అంది మంధర. రాగం పెట్టి పెద్దగా ఏడవసాగింది."ఏడుపాపి, విషయం చెప్పవే." లేచి నిల్చుంది కైక."ఏం చెప్పమంటావు? తెల్లారితే రాముడికి యువరాజ్యపట్టాభిషేకమంట! నీ కొడుకుని కాదని, మహారాజు, నీ సవతి కొడుక్కి రాజ్యాన్ని కట్టబెడుతున్నాడు. ఇప్పుడే ఈ వార్త నాకు తెలిసింది. నీకు చెబుదామని పరిగెత్తుకు వచ్చాను." అంది మంధర. రాముడికి పట్టాభిషేకం! ఆశ్చర్యానందాలకులోనైంది కైక. సన్నగా నవ్వుతూ మంధరను చూసిందామె. 'ఎంత తెలివైనదానివి, ఎంత అందగత్తెవు. అయినా మోసపోయావు. కొంగున కట్టేసుకుందే తల్లీ, మహారాజును కౌసల్య కొంగున కట్టేసుకుంది. కట్టేసుకుని, రాముణ్ణి రాజును చేసుకుంటోంది. నువ్వూ ఉన్నావు, నిద్రపోతున్నావు." అంది మంధర. నెత్తికొట్టుకుంది."ఊరుకోవే! నెత్తికొట్టుకోకు." అంది కైక. ఆ మాటను పట్టించుకోలేదు మంధర. ఇలా అంది."నీ నవ్వులు కావాలి. నీతో సరసాలు కావాలి. కాని, నీ కొడుకు రాజు కాకూడదు. కాకూడదనే వాణ్ణి తాతగారింటికి పంపాడు మహారాజు. పెద్ద కుట్ర చేశాడు. రాముడు రాజయితే నీకూ, నీ కొడుక్కీ దిక్కెవరే తల్లీ?"దేవుడు అన్నట్టుగా పైకి చూపించింది కైక. వస్తోన్న నవ్వును ఆపుకోసాగింది."నవ్వును బిగబట్టడం కాదే! నలుగురిలో నగుబాటు కాకుండా చూసుకో! రాముడు రాజు కాకూడదు. ఈ పట్టాభిషేకం జరగకూడదు. ఏం చేస్తావో, ఎలా చేస్తావో అది ఆలోచించుకో." అంది మంధర. ఇక తనవల్ల కాలేదు. పగలబడి నవ్వింది కైక. పడి పడి నవ్వింది. నవ్వుతూ మంధరను పట్టుకుని తిరిగింది. ఒప్పుకుప్పలాడింది."అమ్మో కళ్ళు తిరుగుతున్నాయి, పడిపోతానే." అని మంధర గగ్గోలు చేస్తోంటే, ఆగి అన్నదిలా కైక."పిచ్చిదానా! ఎందుకే లేనిపోని భయాలూ, అసూయలూ కల్పిస్తావు? రాముడు మాత్రం నా కొడుకు కాదా? భరతుడూ, రాముడూ నాకు వేరువేరు అనుకున్నావా? ఎంత మాత్రం కాదు. నాకిద్దరూ ఒకటే! రాముడికి పట్టాభిషేకం అంటే భరతునికి జరుగుతున్నట్టే."అవాక్కయింది మంధర."నా రాముడికి పట్టాభిషేకం. ఎంత మంచిమాట చెప్పావే! మహారాజు కన్నా ముందుగా నాకీ మాట చెప్పి, నన్నెంతో సంతోషపెట్టావు. అందుకు నీకిదే నా కానుక." అంది కైక. మెడలోని హారాన్ని తీసి, మంధరకి అందజేసింది."కోరుకో! ఇంకేం కావాలో కోరుకో, ఇస్తాను." అన్నది అంతలోనే.చేతిలోని హారాన్నీ, కైకనూ పదేపదే చూసింది మంధర. రగిలిపోయింది. చేతిలోని హారాన్ని బలంగా నేలకేసి విసిరికొట్టింది. పగిలిన హారంలోని వజ్రాలు చెల్లాచెదురయ్యాయి. "మంధర" ..కోపంగా అరిచింది కైక."నువ్వు ఎంతగా అరిచినా నేను భయపడను. నీ మూర?త్వానికి నవ్వాలో ఏడవాలో తెలియడం లేదు. ముంచుకొస్తున్న ఆపదను చూసి మురిసిపోతున్న ఆడదాన్ని నిన్నే చూశాను. రామాభిషేకం నీకు ఆనందంగా ఉందా? బుర్రా బుద్ధీ ఉండే మాట్లాడుతున్నావా? బాగా ఆలోచించవే! రాజ్యార్హత భరతుడికే ఉంది. ఆ అర్హత కలిగిన భరతుణ్ణి చూసి, పట్టాభిషిక్తుడైన రాముడు ఊరుకుంటా డనుకున్నావా? ఊరుకోడుగాక ఊరుకోడు. ఎప్పటికైనా భరతుడు ప్రమాదకారి అని వాణ్ణి అంత మొందిస్తాడు. నీ కొడుకుని నిలువునా కోస్తాడు. లేదంటే తెలివిగా వాణ్ణి వనవాసానికి పంపిస్తాడు." అన్నది మంధర.కళ్ళు చిట్లించింది కైక."కల్లాకపటం ఎరుగడు. పాపం పుణ్యం తెలీదు. భరతుణ్ణి తలచుకుంటేనే బాధగా ఉంది. నేను తట్టుకోలేనే." అంటూ ఏడవసాగింది మంధర. ఓదార్చేందుకన్నట్టుగా ఆమెను దగ్గరగా తీసుకోబోయింది కైక. దూరంగా జరిగింది మంధర. ఇలా అన్నది."రేపటి నుంచి చూడు, నీ సవతి వైభోగం. ఆ ముసలి కౌసల్యకు మహర్దశ పట్టింది. అది రాజ మాత. నువ్వు మామూలు రాణివి. మాతో పాటు నువ్వు కూడా రేపటి నుంచి కౌసల్యకు చేతులు జోడించి నమస్కరించాలి. చెప్పిన పని చెయ్యాలి. నీతో పాటు నీ కొడుకు కూడా ఊడిగం చెయ్యక తప్పదు. రాజు కావాల్సిన వాణ్ణి కావాలనే బానిసను చేస్తున్నావు కదే! నువ్వు తల్లివేనా?"కళ్ళు మూసుకుని వెంటనే తెరిచింది కైక."దశరథుని ముద్దుల భార్య ఈ కైక మంది రాన్ని రేపట్నుంచీ ఎవరూ పట్టించుకోరు. దీనిని ఓ మూలన పడేస్తారు. ఇవాళ ఉన్న శాంతి సౌఖ్యాలు రేపు ఉండవే తల్లీ. చెబుతున్నాను వినవే! నీ కోసమే నా ఆవేదన." అన్నది మంధర. అయినా వినలేదు కైక.

(మిగతా రేపటి సంచికలో)

# పిల్లల్లో కరోనా!



పిల్లలకు కరోనా సోకినా అతిగా కంగారు పడవద్దు. కరోనా నుంచి కోలుకునే అవకాశాలు మెరుగ్గా ఉంటాయనీ, సరైన సపోర్టివ్ కేర్ ఇందుకు తోడ్పడుతుందని పరిశోధకులు అంటున్నారు. చైనా, సింగపూర్‌లకు చెందిన 1065 మంది కరోనా సోకిన పిల్లల మీద జరిపిన అద్యయనం ఒకటి జర్నల్ ఆఫ్ మెడికల్ అసోసియేషన్‌లో ప్రచురితమైంది. ఆ అధ్యయనం ప్రకారం కరోనా సోకిన పిల్లల్లో లక్షణాలు అంతగా బయల్పడవనీ, సరైన సమయంలో ఇన్‌ఫెక్షన్‌ను గుర్తించి సపోర్టివ్ చికిత్సను అందిస్తే, వారు ఒకటి, రెండు వారాల్లో పూర్తిగా కోలుకుంటారనీ పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. ఇటలీలోని యూనివర్సిటీ ఆఫ్ పావియాకు చెందిన అధ్యయనకారుల పరిశీలనలో కొవిడ్ – 19 సోకిన పిల్లల్లో పొడి దగ్గు, జ్వరం, నీరసం లాంటి లక్షణాలు బయల్పడకుండా ఉండే వీలుందని తేలింది. అయితే విరేచనాలు, వాంతులు లాంటి జీర్ణవ్యవస్థ సంబంధిత సమస్యల ద్వారా కరోనా బయల్పడే వీలుందట. అలాగే పరిస్థితి విషమించి, న్యుమోనియాతో షాక్‌కు గురై, మూత్రపిండాల ఫెయిల్యూర్‌తో ఆస్పత్రికి చేరిన ఓ పసికందుకు ఇంటెన్సివ్ కేర్ చికిత్సతో పూర్తిగా పరిస్థితిని అదుపులోకి తేగలిగినట్టు కూడా వారు చెప్పారు. ఈ పరిశోధనలో తొమ్మిదేళ్ల లోపు కరోనా సోకిన పిల్లలు ఆస్పత్రిపాలైనా, ఇప్పటివరకూ ఒక్క మరణం కూడా నమోదు కాలేదని వారంటున్నారు. అయితే ఈ విషయం గురించి మరింత లోతైన పరిశోధనలు మరిన్ని జరపవలసిన అవసరం ఉంది.

# ఏకాగ్రతను పెంచే బాలాసనం

వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంప్‌లో చేరేవారు. ఈత నేర్చుకొనేవారు. లాక్‌డౌన్ మూలంగా ఏదీ కుదరలేదు. మరి వ్యాయామం ఎలా? అందుకే ఇంట్లోనే రోజూ ఉదయం కాసేపు యోగా ప్రాక్టీస్ చేయండి. యోగా చేయడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం చేకూరుతుంది. యోగాను ప్రాథమిక ఆసనాలతో ప్రారంభించాలి. ఈ ఆసనాన్ని బాలాసనం అంటారు. ఈ ఆసనం వేయడం వల్ల రిలాక్సేషన్ లభిస్తుంది. ముందుగా మోకాళ్లపై కూర్చోవాలి. తరువాత పాదాలపై పిరుదులు ఆనించి కూర్చోవాలి. దీన్ని వజ్రాసనం అంటారు. తరువాత నుదురు భాగం మ్యాట్‌కు తగిలేలా ముందుకు వంగాలి. బొమ్మలో చూపిన విధంగా చేతులు ముందుకు చాచి, అరచేతులు మ్యాట్‌పై ఆనించి పెట్టాలి. అలా ఉండి నెమ్మదిగా శ్వాస తీసుకోవడం, వదలడం చేయాలి. కనీసం 30 సెకన్ల పాటు ఈ ఆసనం వేసినా చాలు.



## మేరునగధీరుడు వైయస్ ఆర్ మొక్క వోనిధైర్యం

ఆత్మ స్థైర్యం,
పరోపకార పరాయణత్వం,
పేదలపాలిటి పెన్నిధి,
ధీర చిత్త త్వం,
పెదాలపై చిరునగవు,
మంచి మూర్తిమత్వం,
నిరాడంబరత్వం
ఆరణాలతెలుగువాడు,
ఆజానుబాహుడు,
మందస్మితవదనుడు,
ఉద్యోగుల కల్పతరువు,
రైతుబాంధవుడు,
మనోనిబ్బరత్వం.,
రాయలసీమ సీమ సింహం,
జ్ఞానసాగరుడు,
ప్రజలమనిషి,
మనుషులలో మనీషి,
రాజకీయ దురంధరుడు,
అనేకపదవీ యలంకారుడు
ఉభయ తెలుగు రాష్ట్రాలమాజీ ముఖ్యమంత్రి వర్యులు,
పార్లమెంటు మాజీ సభ్యులు,
పీసీసీ అధ్యక్షులు,
సున్నిత మనస్కులు,
ఆరోగ్య పథక మార్గదర్శి
నూటనాలుగుఅంబులెన్స్ లకాల్పనికుడు
ప్రజాహృదయపు నాయకుడు
చిరునగవులతేడుజి
అత్యుత్తమ నాయకులు
ప్రజాహృదయ నిమగ్నుడు
సమున్నతోదారుడుజి
ధీరోదాత్తుడుజి
ధీరశాంతుడు
ముక్కు సూటితనం
ఉచిత విద్యుత్ పథక
కారకులు



– మల్లాది సోమేశ్వర శర్మ, 9603995769




# ప్రేమకథలో ఆలియా

బాలీవుడ్ టు టాలీవుడ్ ఇటీవల ఆలియా పేరు మార్మోగుతోంది. వరుస బ్లాక్ బస్టర్లతో ఉత్తరాది పరిశ్రమలో సంచలనాలు నమోదు చేసిన ఆలియా తెలుగు సినీపరిశ్రమలో అడుగు పెడుతుండడం అందునా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన ఆర్.ఆర్.ఆర్ లాంటి భారీ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తుండడంతో ఒకటే ఆసక్తి నెలకొంది. అన్నీ కుదిరితే ఆర్.ఆర్.ఆర్ ఈపాటికే రిలీజ్ కావాల్సినది. కానీ మహమ్మారీ క్రైసిస్ అన్నిరకాలుగా ఇబ్బందిపెడుతోంది. ఇదొక్కటే కాదు ఆలియా నటించిన బ్రహ్మాస్త్ర సహా పలు చిత్రాలు రిలీజ్ కి రావాల్సినవి పెండింగులో ఉండిపోయాయి. ఒక రకంగా ఆలియా నటించిన పాన్ ఇండియా సినిమాలన్నీ అనవసర గందరగోళంలో పడిపోయాయనే చెప్పాలి. అయితే ఏ పరిస్థితి ఎలా ఉన్నా.. ఆలియాకు ఆఫర్లు మాత్రం ఆగడం లేదు. ఓవైపు సినిమాలు రిలీజ్ కాకపోయినా మరోవైపు సినిమాలకు సంతకాలు చేస్తూ క్షణం తీరిక లేనంత బిజీ అయిపోతోంది. ఈ ప్రతిభావంతులైన నటి కాల్షీట్ల కోసం అనేక మంది సీనియర్లతో పాటు అగ్ర దర్శకులు వేచి ఉన్నారు. తాజా సమాచారం ప్రకారం.. ఆస్కార్ విజేత కం సౌండ్ డిజైనర్ రసూల్ పోకుట్టి తొలిసారి నిర్మాతగా మారి రూపొందించనున్న తాజా చిత్రంలో అలియా భట్ నటించనుంది. రసూల్ కొంతకాలంగా ఈ ప్రాజెక్ట్ కోసం పని చేస్తున్నాడు. ఇండో-చైనా సరిహద్దులో జరిగిన కొన్ని నిజ జీవిత సంఘటనల ఆధారంగా తెరకెక్కనున్న రొమాంటిక్ ఎంటర్ టైనర్ ఇది. 1967 లో నాథుల (ఇండో చైనా) సరిహద్దు నేపథ్యంలో కథాంశమిది. ఇటీవలి కొన్ని ఎపిసోడ్లకు సంబంధించిన సమాచారం సేకరించారు. సరిహద్దుల్లో బాబా హర్భజన్ సింగ్ అనే భారతీయ సైనికుడి వీర ప్రేమ కథ ఇదని తెలుస్తోంది. త్వరలోనే అధికారికంగా ఈ మూవీలో పని చేసే నటీనటులు సహా సాంకేతిక నిపుణుల వివరాల్ని ప్రకటిస్తామని రసుల్ పూకుట్టి తెలిపారు. ఆలియా ఈ మూవీలో నటించేందుకు ఎంతో ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తోందట.



# కాలేజీ టైంలోనే డేటింగ్ చేసేసా'

ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్.. హైదరాబాద్ లో పుట్టిన ఈ గ్లామర్ డాల్ ముంబైలో పెరిగి అక్కడే సెటిల్ అయింది. 'మున్నా మైకెల్' సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసిన నిధి.. నాగచైతన్య సరసన 'సవ్యసాచి' సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే టైగర్ ష్రాఫ్ తో కాలు కదపడంతో అందరి దృష్టి తన వైపు మళ్లింది. మున్నా మైకెల్ సినిమాలో నిధిని చూసిన ప్రతి ఒక్కరు ఫిదా అయిపోయారు అనుకుంది కానీ అవకాశాలు మాత్రం నిధికి ఆమడ దూరంలో ఉంటున్నాయి. ఇండస్ట్రీలోకి ఎన్నో కష్టాలు పడి వచ్చిన నిధి.. బాలీవుడ్ లో అదృష్టం కలిసి రాలేదని.. 'సవ్యసాచి' సినిమాతో తెలుగులో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. ఆశలు పెట్టుకున్న సినిమా ఆ సినిమా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడు కాస్త టైం తీసుకొని అఖిల్ హీరోగా నటించిన 'మిస్టర్ మజ్ను'లో కన్పించింది. అది కూడా బాక్స్ ఆఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఇక గతేడాది పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో కెరీర్ లో మొదటి హిట్ ను అందుకుంది. ఇక అవకాశాల కోసం గ్లామర్ షో చేయాలని గ్రహించి గ్లామర్ డోస్ పెంచేసింది. ఇక ప్రస్తుతం ఇంటిపట్టునే ఉంటున్న ఈ భామ ఇటీవల తన లవ్.. బ్రేకప్.. క్రష్.. గురించిన వివరాలు బయట పెట్టేసింది. చిన్నప్పుడు స్కూల్లో నాలుగవ తరగతి చదివేటప్పుడే.. ఫస్ట్ టైం ఒక అబ్బాయితో ప్రేమలో పడిందట నిధి. అలా చిన్న వయసులోనే లవ్ అనుభూతి పొందిన అమ్మడు తన ప్రేమను ఎక్కువ కాలం నిలుపుకోలేకపోయిందట. ఆ తర్వాత కాలేజ్ టైంలో మరొక అబ్బాయితో డేటింగ్ కి వెళ్లినట్లు ఒప్పేసుకుంది భామ. ఆ అబ్బాయి లవ్ ప్రపోజల్ ఎప్పటికి మరచిపోలేనని చెబుతోంది. మరి తర్వాత ఏమైందో.. పెద్దగా బయటపెట్టని ఈ అమ్మడు ప్రస్తుతం ప్రేమలో ఉందా లేదా అనేది క్లారిటి ఇవ్వలేదు. ఇక తన సెలబ్రిటీ క్రష్ గురించి చెప్తూ.. బాలీవుడ్ బాద్షా షారుఖ్ అంటే పిచ్చి అంటూ చెప్పుకొచ్చింది. ఇదిలా ఉండగా ప్రస్తుతం అమ్మడు గల్లా అశోక్ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది.



# వామ్మో ఇదేం హాట్ నాయనో

జనంలో ఎప్పుడూ చర్చల్లో వుండే విధంగా ప్లాన్ చేసుకోవడం వర్మకి తెలిసినంతగా మరెవరకీ తెలిసి ఉండదు. ఈ మధ్యకాలంలో లాక్ డౌన్, కరోనా వార్తలు హెడ్ లైన్స్‌లో ఎలా నిలుస్తున్నాయో.. ఇంత సీరియస్ ఇష్యూల్లోనూ తనపై ఫోకస్ ఉండేలా ప్లాన్ చేసుకుని వరుస చిత్రాలను విడుదల చేశాడు వర్మ. ఈ లాక్ డౌన్‌లో పోర్న్ స్టార్ మియా మాల్కోవాతో క్లైమాక్స్ తీసిన వర్మ.. స్వీటీ అనే నగ్న సుందరితో 'నగ్నం' చిత్రాన్ని తీశాడు. ఈ సినిమా కోసం వెస్ట్ గోదావరి నుంచి స్వీటీ అనే హాట్ పాపను తెరపైకి తీసుకువచ్చాడు వర్మ. ఆమె హాట్ నెస్‌తో కుర్రకారుకి పిచ్చెక్కేలా చేశాడు. శ్రీ రాపాక అనే క్యాస్ట్యూమ్ డిజైనర్‌ను స్వీటీ అని పేరు మార్చి ఆమెతో నగ్నం అనే నగ్న చిత్రాన్ని రూపొందించి సోషల్ మీడియా వదిలిపెట్టాడు. ఇప్పుడు వర్మ వదిలిన ఈ నగ్న సుందరి శ్రీ రాపాక యూట్యూబ్‌లో పెద్ద సంచలనంగా మారింది. 8 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నా రాని గుర్తింపు.. నగ్నం అనే లఘు చిత్రంతో అందించి శ్రీ రాపాకను ఓవర్ నైట్ స్టార్‌ని చేశారు వర్మ.



# పింక్‌లో శ్రుతి సెల్ఫ్ షాట్

కెరీర్ పీక్స్ లో ఉండగానే పర్సనల్ లైఫ్ కి ప్రాధాన్యత అంటూ అన్నిటినీ వదిలిపెట్టి వెళ్లిపోయింది. విదేశీ బోయ్ ఫ్రెండ్ మైఖేల్ కోర్సలేతో మత్తులో మునిగిపోయి సర్వాన్ని త్యజించింది. అయితే పర్సనల్ లైఫ్ ఏదైనా తనకు సాంత్వన కలిగించిందా? అంటే అదేమీ కనిపించలేదు. ప్రేమ వైఫల్యం చాలా ఇబ్బందులకు గురి చేసింది. ఆ తర్వాత డిప్రెషన్ నుంచి కోలుకునేందుకే ఏళ్లకు ఏళ్లు పట్టింది. ఇన్నాళ్టికి ఎలాగోలా కుదుటపడుతోంది శ్రుతి లైఫ్. ఇప్పుడిప్పుడే జనసందోహంలోకి వస్తోంది. మాస్ మహారాజ్ రవితేజ సరసన క్రాక్ అనే చిత్రంలో నటిస్తోంది. బలుపు ఫేం గోపిచంద్ మలినేని ఈ చిత్రంలో రవితేజకు శ్రుతి అయితేనే సరిజోడు అని భావించి ఎంపిక చేసుకున్నారు. అంతా సవ్యంగా సాగితే ఈపాటికే సినిమా రిలీజ్ కావాల్సినది. కానీ వైరస్ మహమ్మారీ ప్రణాళికల్ని దెబ్బ కొట్టింది. అయితే ఈ గ్యాప్ లో శ్రుతి పూర్తిగా వరుస ఫోటోషూట్లతో వేడి పెంచుతోంది. తాజాగా తనకు తానే తీసుకున్న సెల్ఫ్ షాట్ ఫోటోల్ని రిలీజ్ చేస్తూ అంతకంతకు హీట్ పెంచేస్తోంది. ఇవన్నీ ప్రఖ్యాత జేఎఫ్.డబ్ల్యూ కవర్ పేజీ కోసం సెలెక్ట్ చేసినవి. నిన్ననే శ్రుతి లేటెస్ట్ షూట్ కి సంబంధించిన జేఎఫ్. డబ్ల్యూ కవర్ పేజీ ఫోటో రిలీజైంది. ఆ తర్వాత సెకండ్ ఫోటో ఇదిగో ఇలా అంతర్జాలంలో వైరల్ గా దూసుకుపోతోంది. పింక్ మఖమల్ డిజైనర్ వేర్ లో శ్రుతి స్టన్నింగ్ అప్పియరెన్స్ మతి చెడగొడుతోంది. ముఖ్యంగా ఆ ఇన్నర్ డిజైన్ లోహకాంతులు తళతళలాడిపోతూ శ్రుతి అందాల్ని పదింతలు పెంచాయి. పింక్ కి కాంబినేషన్ గా ఆ గోల్డ్ షైన్ కలర్ హైహీల్స్ పర్ఫెక్ట్ గా యాప్ట్ అయ్యాయి. మేకప్.. డిజైన్ సహా ప్రతిదీ శ్రుతి స్వయంగా సెల్ఫ్ గా రెడీ అయినవే కావడం ఇక్కడ మరో ప్రత్యేకత.

# ప్రభాస్ -హృతిక్ మల్టీస్టారర్ యువీలోనేనా?



డార్లింగ్ ప్రభాస్ సినిమా అంటే అది కచ్చితంగా యువి క్రియేషన్స్ లోనే ఉంటుందనేది తెలిసిన వ్యవహారమే. స్నేహితులతో కలిసి ప్రభాస్ ఈ బ్యానర్ ని విజయవంతంగా రన్ చేస్తున్నారు. ముఖ్యంగా బాహుబలి 1.. బాహుబలి 2 సంచలన విజయాలు సాధించిన తర్వాత ప్రభాస్ యు.వి.క్రియేషన్స్ లోనే వరుసగా రెండు చిత్రాల్లో నటించారు. బాహుబలి ఫ్రాంఛైజీని ఆర్కా మీడియా సంస్థ సక్సెస్ చేసింది. ఆ తర్వాత సాహో చిత్రం యువి క్రియేషన్స్ బ్యానర్ లో అత్యంత భారీ బడ్జెట్ తో తెరకెక్కి రిలీజైంది. ఆ సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా సాహో సెట్స్ లో ఉండగానే ప్రభాస్ 20 చిత్రాన్ని కూడా ఇదే బ్యానర్ లో ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సినిమాకి రాధేశ్యామ్ అనే టైటిల్ వినిపిస్తోంది. చిత్రీకరణ ముగింపులోనే ఉండగా మహమ్మారీ లాక్ డౌన్ వల్ల వాయిదా పడింది. ప్రభాస్ 21 ఇప్పటికే నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతి మూవీస్ లో లాక్ అయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ప్రభాస్ నటించే 22వ సినిమా గురించి ఇప్పటికే ఆసక్తికర చర్చ సాగుతోంది. 2021 ఎండింగ్ లేదా 2022లో ప్రారంభమయ్యే ఈ మూవీకి బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ దర్శకత్వం వహిస్తారని ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా కేటగిరీలో తెరకెక్కిస్తారని ప్రచారమవుతోంది. అయితే ఈ మూవీని ఏ బ్యానర్ లో నిర్మిస్తారు? అన్నదానికి మాత్రం ఇంతవరకూ సరైన క్లారిటీ లేదు. ఒకవేళ ప్రభాస్ 22 లో హృతిక్ నటిస్తే అది భారీ మల్టీస్టారర్ గా అవతరిస్తుంది. అప్పుడు కచ్చితంగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టై అప్ తప్పనిసరి అని భావిస్తున్నారు. అలాంటప్పుడు ప్రభాస్ కి చెందిన యువి క్రియేషన్స్ సంస్థ బాలీవుడ్ నిర్మాణ సంస్థతో భాగస్వామ్యంలో ఈ మూవీని నిర్మించే వీలుందని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఇక ఈ మూవీ బడ్జెట్ రేంజ్ కూడా ఊహించనంతగా ఉంటుందని ఫ్యాన్స్ లో ఎగ్జయిట్ మెంట్ నెలకొంది. అయితే దీనిని అధికారికంగా కన్ఫామ్ చేస్తూ డార్లింగ్ ఏదైనా సమాచారం ఇస్తారేమో చూడాలి.

# చిచ్చురేపుతున్న అందాల రాక్షసి!!




ఏ మంత్రమో అల్లేసిందిలా.. అంటూ 2012లో 'అందాలరాక్షసి' సినిమాతో తెలుగు పరిశ్రమలో అడుగుపెట్టింది లావణ్య త్రిపాఠి. తన ఫస్ట్ సినిమాతోనే క్యూట్ క్యూట్ అభినయంతో ఆకట్టుకున్న లావణ్య.. టాలీవుడ్ కి మరో తెలుగు అమ్మాయి లాంటి అందం దొరికిందనే ఫీల్ కలిగించింది. ఇక ఈ డెహ్రాడూన్ అమ్మడికి తిరుగుండదులే అని అందరూ అనుకున్నారు. అనుకున్నట్టుగానే భలే భలే మగాడివోయ్.. శ్రీరస్తు శుభమస్తు.. సోగ్గాడే చిన్ని నాయనా.. హిట్లతో అభినయానికి అవకాశమున్న పాత్రలనే ఎంచుకుంటూ వచ్చింది ఈ ముద్దుగుమ్మ. కొంతకాలం తరువాత వరుస పరాజయాలతో లావణ్య వెనుక పడిపోయింది. ఇక ఈ హీరోయిన్ కెరీర్ ముగిసినట్టే అని అందరూ అనుకునేలా చేసింది. కానీ చాలా గ్యాప్ తీసుకొని మళ్లీ ఇటీవలే 'అర్జున్ సురవరం' సక్సెస్ తో ఈ 'అందాల రాక్షసి' సక్సెస్ ట్రాక్ ఎక్కింది. అయితే అందాల రాక్షసి నుండి అర్జున్ సురవరం వరకు లావణ్య ఒక్కసారి కూడా టాప్ లిస్టులో అడుగు పెట్టలేకపోయింది. ఇక తాజాగా అమ్మడు ఇంస్టాగ్రామ్ వేదికగా అందాల విందు ఆరంభించింది. ప్రస్తుతం లావణ్య యువ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది. ఇటీవలే తమిళంలో 'వాల్మీకి' ఫేమ్ అథర్వ మురళీ సరసన నటించే అవకాశాన్ని దక్కించుకుంది. అలాగే సందీప్ కిషన్ 'ఏ1 ఎక్స్ ప్రెస్' చిత్రంలో లావణ్య హాకీ ప్లేయర్గా నటిస్తోంది. వీటితో పాటు కార్తికేయ హీరోగా నటిస్తున్న 'చావు కబురు చల్లగా'లో హీరోయిన్గా ఫైనలయింది. ఇటీవల అవసరమైతే బికినీ అందాలను ఆరబోయడానికి తాను సిద్ధమంటూ సంచలనం రేపింది. తాజాగా లావణ్య ఇంస్టాగ్రామ్ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వైట్ సారీ కట్టుకొని చాలా పద్ధతిగా ఎలాంటి గ్లామర్ షో చేయకుండా సింపుల్ పోజిచ్చింది. కానీ చీర కడితే ఎలాంటి బ్యూటీ అయినా వారి అందం రెట్టింపు అవుతుందని మళ్లీ నిరూపించిందని నెటిజన్లు తెగ పొగిడేస్తున్నారు. మరి అమ్మడు త్వరలో ఏదైనా భారీ హిట్ కొడుతుందేమో చూడాలి!

# నిర్మాతగా చిరంజీవి కూతురు సుస్మిత



చిరంజీవి ఇంటి నుంచి మరొకరు నిర్మాణ రంగంలోకి అడుగు పెడుతున్నారు. తాజాగా చిరు పెద్ద కూతురు సుస్మిత నిర్మాతగా మారబోతున్నారు. మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ గురించి అందరికీ తెలిసిందే. చిరు కుమారుడు రామ్ చరణ్ స్టార్ హీరోగా సినిమాల్లో రాణిస్తున్న విషయం తెలిసిందే. అటు పెద్ద కూతురు సుస్మిత కూడా చిరు సినిమాలకు కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తుంది. చిరంజీవి నటించిన ఇంద్ర, సైరా వంటి సినిమాలకు ఆమె కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేసింది. తన టాలెంట్‌తో మంచి పేరు కూడా సంపాదించుకున్నారు. ఇక చిన్న కూతురు శ్రీజ పెద్దగా ఈ విషయాల్ని పట్టించుకోదు. అయితే సుస్మిత మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తన కెరీర్ ని మరో మలుపు తిప్పేందుకు ఇప్పుడామె నిర్మాణ రంగంలోకి అడుగుపెడుతూ నిర్మాతగా కూడా మారుతున్నారు. గోల్డ్ బాక్స్ ఎంటర్ టైన్మెంట్' పేరిట ఓ చిత్ర నిర్మాణ సంస్థను నెలకొల్పాలని సుస్మిత సిద్ధమయ్యారు. అయితే దానికన్నా ముందుగా వెబ్ సీరీస్ నిర్మాణానికి ఆమె శ్రీకారం చుట్టారు. నిన్ననే దీనికి సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ఓటీటీ వేదికలు బాగా ప్రాచుర్యంలోకి రావడంతో వాటి కోసం ఆమె పలు వెబ్ సీరీస్ లను నిర్మించడానికి ప్లాన్ చేసుకుంటున్నారు. ఇక ముందు ముందు తమ ఫ్యామిలీ హీరోలతో ఆమె సినిమాలు కూడా నిర్మించే ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. ఇంకేముంది అంతా అనుకున్నట్లు జరిగితే ఇక సుస్మిత కూడా సినీ నిర్మాతగా మారనున్నారు. ఇప్పటికే చిరు తనయుడు రామ్ చరణ్ నిర్మాణ రంగంలోకి వచ్చిన విషయం తెలిసిందే. తండ్రి చిరంజీవి రీ ఎంట్రీ మూవీ 'ఖైదీ నెంబర్ 150'తో నిర్మాతగా మారాడు రామ్ చరణ్. ఆ తర్వాత 'సైరా నరసింహారెడ్డి' సినిమాను నిర్మించాడు. ఇపుడు కొరటాల శివ దర్శకత్వంలో 'ఆచార్య' సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే చిరు సోదరులు పవన్ కళ్యాణ్, నాగబాబు కూడా పలు సినిమాల్ని నిర్మించారు. చిరంజీవి తమ్ముడు నాగబాబు అంజనా ప్రొడక్షన్స్‌లో తెరకెక్కిన 'రుద్రవీణ' 'త్రినేత్రుడు' సినిమాలకు సమర్పకుడిగా వ్యవహరించారు. పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై 'సర్దార్ గబ్బర్ సింగ్' 'ఛల్ మోహన్ రంగా' వంటి సినిమాలను నిర్మించారు పవన్ కళ్యాణ్.

# ప్రభాస్, విజయ్ దేవరకొండ నా డ్రీమ్ హీరోలు



ప్రభాస్, విజయ్ దేవరకొండతో కలిసి నటించడం తన కల అని అన్నారు హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్. త్వరలోనే వాళ్లిద్దరితో కలిసి నటించే అవకాశం వస్తుందని ఆమె. 100 సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్.. తొలి సినిమాతోనే ఆకట్టుకున్నారు. ఈ ఒక్క సినిమాతోనే ఆమె పాపులర్ అయిపోయారు. పాయల్ రాజ్‌పుత్ అంటే అందం మాత్రమే కాదు ప్రతిభావంతురాలైన నటి కూడా. ఏ క్యారెక్టర్‌లోనైనా ఆమె ఒదిగిపోగలదు. ఆమె ఇప్పటి వరకు చేసిన పాత్రలన్నీ అలాంటివే. కాకపోతే, 100 సినిమా తరవాత ఆమె చేసిన చిత్రాలు అంతలా ఆడలేదు. మరోవైపు, 'వెంకీమామ'లో పాయల్ చేసిన పాత్రకు విమర్శలు వచ్చాయి. అయితే, 'డిస్కోరాజా'లో ఆమె నటనకు మంచి మార్కులే పడ్డాయి. ప్రస్తుతం పాయల్ లేడీ ఓరియెంటెడ్ సినిమా '5 తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉంటే, తాజాగా పాయల్ రాజ్‌పుత్ 'తెలుగు బులెటిన్' వెబ్‌సైట్‌తో మాట్లాడారు. ఈ ఇంటర్వ్యూలో ఆమె పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. మాస్ మహారాజా రవితేజ అంటే తనకు చాలా ఇష్టమని చెప్పారు. టాలీవుడ్‌లో రవితేజ, ప్రభాస్ తన ఫేవరేట్ హీరోలని వెల్లడించారు. ఫేవరేట్ హీరోయిన్ తమన్నా అని పేర్కొన్నారు. అయితే, తనకు ప్రభాస్, విజయ్ దేవరకొండ చిత్రాల్లో నటించాలన్నది కల అని చెప్పారు పాయల్. త్వరలోనే తన కల నెరవేరుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. అలాగే, దర్శకులు సందీప్ రెడ్డి వంగ, తేజతో పనిచేయాలని ఉందని పాయల్ అన్నారు. 100 డైరెక్టర్ అజయ్ భూపతితో కూడా మరోసారి పనిచేయాలని ఉందన్నారు. ఇక తన కెరీర్ గురించి మాట్లాడుతూ.. మోడలింగ్ నేర్చుకున్న తరవాత ఢిల్లీ నుంచి ముంబై వెళ్లానని, అక్కడికి వెళ్లిన కొన్ని రోజులకే హిందీ సీరియల్‌లో అవకాశం వచ్చిందని పాయల్ చెప్పారు. సీరియల్స్ నటిస్తోన్న సమయంలోనే పంజాబీ, తెలుగు సినిమా అవకాశాలు వచ్చాయన్నారు.

# బాలకృష్ణకు జోడీగా అమలాపాల్!



బాలకృష్ణ సరసన హీరోయిన్‌గా అమలాపాల్‌ను ఎంపిక చేశారని టాక్. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లకు చోటు ఉండగా.. అందులో ఒక హీరోయిన్‌గా అమలాపాల్‌ను ఓకే. నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఓ సినిమా వస్తోన్న సంగతి తెలిసిందే. ఇది బాలకృష్ణ 106వ చిత్రం. ఇంకా టైటిల్ ఖరారు చేయలేదు. 'మోనార్క్', 'సూపర్ మ్యాన్' టైటిల్స్‌ను పరిశీలిస్తున్నట్టు ఇండస్ట్రీ టాక్. ఈ చిత్రాన్ని ద్వారకా క్రియేషన్స్ బ్యానర్‌పై మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మిస్తున్నారు. అయితే, ఈ సినిమాలో బాలకృష్ణ తప్ప ఇతర పాత్రధారులు ఎవరనే విషయంపై అధికారిక ప్రకటనలేదు. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉంటారని చిత్ర వర్గాల సమాచారం. ఈ ఇద్దరిలో ఒక కొత్త హీరోయిన్‌కు చోటుందట. ఇక మరో హీరోయిన్‌గా ఎవరిని ఎంపిక చేశారనే విషయంలో ఇప్పటికే చాలా రూమర్లు వచ్చాయి. హీరోయిన్ అంజలి పేరును కూడా బోయపాటి శ్రీను పరిశీలించారని సమాచారం. అయితే ప్రముఖ నటి అమలాపాల్ ఈ సినిమాలో బాలయ్య సరసన నటించనున్నారని తాజా వినిపిస్తోన్న వార్త. ఇది సినిమాకు చాలా కీలకమైన పాత్ర కావడంతో అమలాపాల్‌ను బోయపాటి సంప్రదించారట. ఆమెకు కథ నచ్చడంతో వెంటనే పచ్చజెండా ఊపేసారని అంటున్నారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వస్తుందట.

## తిరుపతి, గుంటూరు, కడప, కర్నూలు, నెల్లూరు వార్తలు

## వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, జూలై 8:** మాజీ ముఖ్యమంత్రి,, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు తమ వంతు కృషి చేస్తామని జీవీఎంసీ గుర్తింపు యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం ఆనందరావు అన్నారు. బుధవారం ఇక్కడ గుర్తింపు యూనియన్ కార్యాలయంలో డాక్టర్ వైయస్ఆర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు,. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు,, తొలుత వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు,,. ఈ సందర్భంగా ఆనంద్ రావు మాట్లాడుతూ వైయస్ ముఖ్యమంత్రిగా బడుగు.. బలహీన వర్గాల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు.. వారి సంక్షేమమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. విద్య.. వైద్యం తో పాటు స్థానిక సంస్థల బలోపేతానికి వైఎస్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. జీవీఎంసీ కి జెఎన్ఎన్ యు ఆర్ఎం పథకం ప్రాజెక్ట్ ల కింద ఒకేసారి 2000 కోట్లు మంజూరు చేసిన ఘనత వైయస్ కే దక్కుతుందన్నారు,. యూనియన్ ప్రధాన కార్యదర్శి లంక భాస్కరరావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి వైయస్ ఎంతగానో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. గుర్తింపు యూనియన్ గౌరవ సలహాదారు.., జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైయస్ కే దక్కుతుందన్నారు,,.. వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత కల్పించి ప్రతి ఒక్కరి మనసులోనూ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయంగా మిగిలిపోయారన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి సైతం వైయస్సార్ నిరంతరం కృషి చేశారని... ఇళ్ల స్థలం లు ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రెల్లి సత్యం కింతాడ శ్రీను ,, జి రామకృష్ణ, కుమార్.. పరమేష్ శ్రీను దుర్గావతి,, పెద్ద ఎత్తున ఉద్యోగులు.. కార్మికులు పాల్గొన్నారు.

## కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, జూలై 8:** 39 వ వార్డు వైయస్సార్సీపి కార్పొరేటర్ అభ్యర్థి కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో బుధవారం వార్డు పరిధిలోని లక్ష్మీ టాకీస్ జంక్షన్లో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 71వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైస్సార్సీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావుపూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్ జన్మదినోత్సవ కేక్ ను కట్ చేసి అందరికి పంపిణీ



చేశారు. పేదలకు బియ్యం, పళ్ళు, దుప్పట్లు ద్రోణంరాజు చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలందరికీ వివరించారు. కార్యకర్తలందరూ కలిసి సమిష్టి కృషితో.... వార్డులో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుల పెద్ద కదిరి అప్పారావు గారు, ముస్లిం కుల పెద్ద అలీ ఖాన్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తు నల్లబాబు గారు, ఇల్ల రాజు గారు, మత్స్యకార నాయకుడు తిత్తి కృష్ణ, సాబీర బేగం, ముత్తు శ్రీను, రామోలు సత్య గారు, వెంకట్ గారు మణి కుమార్ గారు. ముజీఫ్ ఖాన్ గారు, మాధురి, రమణమ్మ, సీమెన్ భాష, హీరా, ఇక్బాల్, విజయ్, అచ్చన్న, గణేష్, సకలసూరి, రామకృష్ణ, దూడ తాతారావు, బంగారి, సాజిద్, కుదురు తుల్లా, పాల్గొన్నారు.

## సీపీబ్రౌన్ గ్రంధాలయ అభ్యున్నతికి వైస్సార్ సహకారం మరువలేనిది

### యోగివేమన ఉపకులపతి



**కడప, వార్తావళి, జూలై 8:** సీపీబ్రౌన్ గ్రంధాలయాన్ని 2005లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని ప్రత్యేక నిధులు మంజూరు చేసి గ్రంథాలయ అభ్యున్నతికి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై యస్ రాజశేఖర రెడ్డి సహకారం మరువలేనిది యోగివేమన ఉపకులపతి ఆచార్య ఎం సూర్య కళావతి పేర్కొన్నారు. నగరంలోని సీపీబ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో బుధవారం వైస్సార్ 71 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ గ్రంధాలయ వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రీ కోరిక మేరకు 2005 లో ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని రూ..15 లక్షల నిధిని కేటాయించి శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయానికి అప్పగించ్చారు. 2008లో యోగివేమన విశ్వ విద్యాలయంలో విలీనం చేయడంతో సీపీబ్రౌన్ గ్రంధాలయం భాషా పరిశోధన కేంద్రంగా దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో కులసచివులు విజయ రాఘవ,కేంద్రం బాద్యులు డాక్టర్ మూల మల్లి కార్జున రెడ్డి,కేంద్ర సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి,చింతకుంట శివారెడ్డి,గ్రంధపాలకుడు రమేష్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొని నివాళ్ళు అర్పించారు.

## కాలానికి అతీతంగా ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ నిలిచారు



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, జూలై 8:** కాలానికి అతీతంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలచిన మహానాయకుడు వై.ఎస్ రాజశేఖర రెడ్డి అని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఏయూలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి వీసీ ప్రసాద రెడ్డి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఎంపీ వి. విజయసాయి రెడ్డి అందించిన శుభాకాంక్షలను ఉద్యోగులకు అందించారు. అనంతరం మాట్లాడుతూ మహానాయకుల గురించి అందరూ వింటారని, ప్రత్యక్షంగా వైఎస్ రాజశేఖర రెడ్డిని మనందరం చూసామన్నారు. ప్రజా పక్షపాతిగా నిలుస్తూ ఆయన జన్మదినాన్ని రైతు దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. రైతుల పట్ల ఆయన వాత్సల్యానికి ఇది నిదర్శనమన్నారు. మహానేత పాలనలో వర్షాలు విస్తారంగా కురిసి కరువు జాడ కూడా లేదన్నారు. మహానేత ఆశయ సాధన దిశగా ప్రతీ వ్యక్తి పనిచేయాలని పిలుపునిచ్చారు. మహానేత వై.ఎస్.ఆర్ ప్రవేశ పెట్టిని ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ పథకాలు ప్రతీ కుటుంబానికి ఎంతో మేలు చేసాయన్నారు. నేడు లక్షలాది మంది పేద విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించడానికి మహానేత అమలు చేసిన పథకాలే కారణమన్నారు. వై.ఎస్ రాజశేఖర రెడ్డి పరిపాలనలో విశ్వవిద్యాలయాలు శోభిల్లాయన్నారు. విశ్వవిద్యాలయాల ఉద్యోగులకు సైతం ఆయన ఎన్నో వరాలను అందించారని గుర్తుచేసుకున్నారు. మహానేత తనయునిగా నేడు వై.ఎస్ జగన్ మోహన రెడ్డి తన తండ్రికి ఇచ్చిన మాటకోసం తన జీవితంలో అత్యంత కీలకమైన దశాబ్ధ కాలాన్ని ప్రజలతో గడిపి, నేడు ముఖ్యమంత్రిగా సంక్షేమ పాలనను అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్,ఆటా అధ్యక్షులు ఆచార్య జాలాది రవి, ఏయూఇయూ అధ్యక్షుడు డాక్టర్ జి.రవికుమార్, విశ్రాంత ఆచార్యుల సంఘం అధ్యక్షులు ఆచార్య టి.తిమ్మారెడ్డి, హాస్టల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె. అప్పారావు,పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య ఆర్.శివ ప్రసాద్, డీన్లు, ఆచార్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి హయాంలో "పేదల పండుగ"గా ఇళ్ల నిర్మాణం




**కడప, వార్తావళి, జూలై 8:** కడప నగరానికి సుమారుగా 20 కిలోమీటర్ల దూరములో ఉన్న నానా పల్లె పరిసర ప్రాంతాల్లో జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాల పంపిణీ కోసం నివాస యోగ్యం కానీ కొండలను, గుట్టలను కొట్టి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నీటి శుద్ధి ప్రదేశాన్ని, వాగులను చదును చేసి పంపిణీ చేయాలని చూస్తుంది... అలాగే అక్కడ 16 సంవత్సరాలు నిండిన, బాగా పండే మామిడి తోటలను నోరులేని రైతుల నుండి లాక్కొని లే అవుట్ లు వేసి పేదలకు స్థలాలు పంపిణీ చేస్తామంటోంది వైకాపా ప్రభుత్వం... మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే దానికేనా... ఆచరణలో సూన్యం.. ఆ రైతులు ఎందుకు మా పట్టా భూములను చదును చేస్తున్నారని అధికారులను అడిగితే ఇవి చుక్కల భూములని చెప్తున్నారు. వారు తరతరాల నుండి సాగుచేసుకుని జీవనం సాగిస్తున్న ఆ భూములు ఇప్పుడెలా చుక్కల భూములైనాయో రైతులకు అర్థం కాని అయోమయ పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు.

**పేదలు నగరంలో జీవించే హక్కు లేదా..?**

చారిత్రక కాలంలో ఊరికి చివర కొన్ని వర్గాల ప్రజలకు ఇల్లు ఇచ్చి, దూరంగా పెట్టేవారులి.. లివైకాపా ప్రభుత్వ తీరు చూస్తుంటే ఆ కాలం పునరావృతం చేస్తున్నట్లున్నారు. నోరులేని వారులే అని చాలీచాలని ఒక్క సెంట్ స్థలం ఇచ్చి మాది పేదల పార్టీ అని చీప్పుకొనేందుకు ఎత్తుగడనే ఈ తంతంతాలి...! టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తయిన ఇళ్లను 13 నెలలైనా పేదలకు స్వాధీనం చేయకుండా వైసిపి వేధించడం గర్హనీయం. ఇందులో రాష్ట్ర ఎస్సీ నాయకుడు జలతోటి జయకుమార్ పాల్గొన్నారు.

## సీపీబ్రౌన్ భాషా కేంద్రానికి 500 పుస్తకాలు వితరణ



**కడప, వార్తావళి, జూలై 8:** నగరంలోని ఎన్జీఓ కాలనీ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సి. నాగేంద్ర,ఉపాధ్యాయురాలు చంద్రకళ దంపతులు అమూల్యమైన, 500 పుస్తకాలను మంగళవారం సీపీబ్రౌన్ భాషా కేంద్రం బాద్యులు డాక్టర్ మూల మల్లికార్జున రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కేంద్రం బాద్యులు డా.. మూల మల్లి కార్జున రెడ్డి మాట్లాడుతూ నాగేంద్ర చంద్రకళ దంపతులు అందజేసిన పుస్తకాలు పోటీ పరీక్షలకు, ఐఐటీ,వైద్య విద్యార్థులకు ఉపయోగపడేటివి అన్నారు.అలాగే ఇతిహాసల,చరిత్రకు సంబంధించిన పుస్తకాలు ఉన్నాయన్నారు.. పరిశోధనా విద్యార్థులు ఈ పుస్తకాలు ఉపయోగించికోవచ్చన్నారు. నాగేంద్ర దంపతులు కేంద్రానికి పుస్తకాలు బహుకరించినందుకు యోగివేమన విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య సూర్య కళావతి కులసచివులు విజయ రాఘవ,కేంద్ర సహాయ పరిశోధకులు డాక్టర్ బి.గోపాలకృష్ణ శాస్త్రి,డాక్టర్ సి శివారెడ్డి గ్రంథ పాలకుడు రమేష్ హర్షం వ్యక్తం చేశారు.

## పల్లెలకూ విస్తరించిన కబ్జాల సంస్కృతి



**నెల్లూరు, వార్తావళి, జూలై 8:** గతంలో మహానగరాలకు, పట్టణ ప్రాంతాలకే పరిమితమైన కబ్జాల పర్వం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించింది. అధికారం, పలుకుబడి తమ వెంట ఉంటే చాలు అది ప్రభుత్వ భూమి అయినా, ప్రైవేటు స్థలమైన పా గా వేయటమే... !ఇదే కోవలో విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించారు కొందరు ప్రబుద్ధులు. ఉదయగిరి మండలం దాసరపల్లి గ్రామం లోని ప్రజల అవసరాలకు వినియోగించవలసిన ప్రభుత్వ స్థలాన్ని కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం గ్రామస్తులను ఆందోళన కు గురి చేస్తుంది. దాసరపల్లి బి.సి.కాలనీ కి సంబంధించి మసీదు, పాఠశాల, దర్గా ఇతర ప్రజా ఉపయోగ అవసరాల కోసం ఆ కాలనీ నిర్మాణం చేపట్టిన రోజునే ప్రభుత్వం కొంత స్థలాన్ని కేటాయించింది. అయితే కాలక్రమేణా గ్రామం విస్తరించి స్థలం విలువ పెరుగుదలను గమనించిన కొందరు ఆ స్థలాన్ని ఆక్రమించేందుకు సిద్ధ పడి నిర్మాణానికి సైతం ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నారు. గ్రామస్తులు నెత్తి నోరు బాదుకుంటున్న, భవిష్యత్తులో అవసరమైనప్పుడు స్థలం ఉండదు అని వారించినా, అక్రమార్కులు తమ పనులు తాము చేసుకుంటూ పోవడం గ్రామస్తులను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ విషయంపై గ్రామ పంచాయతీ అధికారి కానీ, గ్రామ రెవెన్యూ కార్యదర్శి, కానీ సచివాలయ అధికారులు కానీ, మండల రెవిన్యూ అధికారులు కానీ స్పందించకపో వడం తమకు బాధ కలిగిస్తుందని గ్రామస్తులు అంటున్నారు. ఊరందరికీ కావాల్సిన స్థలం ఏ ఒక్కరికో పరిమితమై పోతే భవిష్యత్తులో గ్రామ అవసరాలకు ఏం చేయాలి అంటూ ప్రశ్నిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామ అవసరాల కోసం విడిచిపెట్టిన స్థలం కబ్జాదారుల చేతుల్లో నుంచి బయటకు లాగాలని దాసరిపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఎల్జీ పాలిమర్స్ యాజమాన్యాన్ని అరెస్టు చేయడాన్ని స్వాగతించిన సీపీఐ



**విశాఖపట్నం, ఉత్తరం, వార్తావళి, జూన్, 08 :** విశాఖ నగరంలో ఎల్జీ పాలిమర్స్ రసాయన పరిశ్రమలో స్టైరిన్ లీకైన ఘటనలో 15 మంది మరణానికి పలువురు అస్వస్థతకు గురికావడానికి కారకులైన 12 మంది ఎల్జీ పాలిమర్స్ యాజమాన్యాన్ని అధికారులను పోలీసులు అరెస్టు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తోందని పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి బుధవారం పత్రికలకు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు.ఎల్జీ పాలిమర్స్ ఘటనలో యాజమాన్యాన్ని 12 మందిని అరెస్టు చేయడం మంచి పరిణామమే అని అయితే పరిశ్రమల శాఖ అధికారి ఒక్కరిని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఇద్దరినీ సస్పెండ్ చేయడం కంటితుడుపు చర్య అనీ వారిని కూడా బాధ్యులు చేసి కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగిన నాటి నుండి సీపీఐ పరిశ్రమ యాజమాన్యంతో పాటు డెప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులను సైతం ఇందులో బాధ్యులు చేస్తూ వారిపై కేసులు పెట్టి విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## వైయస్ పాలన గుప్తుల కాలం నాటి స్వర్ణయుగం: విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, ఉత్తరం, వార్తావళి, జూన్ 08:** మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు పార్క్ హెూటల్ జంక్షన్ లో కొయ్య ప్రసాద్రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ముఖ్యఅతిదిగా విచ్చేసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ వైయస్ జన్మదినోత్సవాన్ని రైతు దినోత్సవంగా ప్రకటించడం హర్షదాయకం అన్నారు. వ్యవసాయ రంగానికి ప్రాముఖ్యత ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్రెడ్డి అని అన్నారు. అటువంటి ముఖ్యమంత్రి దేశ చరిత్రలో మరొకరెవరూ కనిపించరని పేర్కొన్నారు. జలయజ్ఞం ద్వారా పంట భూములను సస్యశ్యామలం చేశారని, వ్యవసాయం దండగ అని గత ప్రభుత్వం భావిస్తే రాజశేఖర్రెడ్డి వ్యవసాయాన్ని పండగలా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని అందించారన్నారు. 32 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం, 26 లక్షల ఎకరాల అటవీ భూములపై ఆదివాసీలకు హక్కులు కల్పించడం వైయస్ రాజశేఖర్రెడ్డి కే దక్కుతుంది అని కొనియాడారు. బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా వైయస్ పని చేశారని తెలిపారు. వైయస్ పాలన గుప్తుల కాలం నాటి స్వర్ణయుగం అని కొనియాడారు. వైఎస్ పాలన ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో సువర్ణాధ్యాయం గా మిగిలిపోతుందని,భావి తరాలు వైఎస్ పాలనను గుర్తు పెట్టుకుంటాయని తెలిపారు.కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు,విఎంఆర్డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్,శాసన సభ్యులు నాగిరెడ్డి, అదీప్రాజ్, నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్, సమన్వయ కర్తలు కేకే రాజు, అక్కరమాని విజయనిర్మల,మాజీ శాసనసభ్యులు తైనాలవిజయకుమార్,ఎస్ఏ రెహన్. తిప్పల గురుమూర్తిరెడ్డి, నాయకులు ఐ హెచ్ ఫరూకి, రవిరెడ్డి,పక్కిదివాకర్, గుంటూరునరసింహమూర్తి,వరుదు కళ్యాణి,జాన్ వెస్లీ, తుల్లి చంద్రశేఖర్యాదవ్,విల్లూరి భాస్కరరావు పాల్గొన్నారు.

## పేద ప్రజల గుండె చప్పుడు వైఎస్ఆర్

### రాయలసీమ విద్యార్థి సంఘాల జెఎసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు



**కర్నూలు, ఉత్తరం, వార్తావళి, జూన్ 08:** తెలుగువారికి పరిచయం అక్కర్లేని పేరు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండుసార్లు బాధ్యతలు స్వీకరించి తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేసుకున్న మహా నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిని రాయలసీమ విద్యార్థి సంఘాల జెఎసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు వైఎస్ఆర్ ను కొనియాడారు. స్థానిక కర్నూలు నగరంలో ఆ మహా నేత వైఎస్ఆర్ 71 వ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి జెఎసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని ఆ కష్టాలనే సంక్షేమ పథకాలుగా రూపుదిద్ది ఎంతో మంది అభిమానాన్ని సంపాదించి, ప్రజలకు గుండెలలో నిలిచిపోయిన వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారని అన్నారు. ఆ మహానాయకుడు భౌతికంగా మన మధ్య లేఖపోయిన ఆయన ప్రవేశపెట్టిన పథకాలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని చెప్పుకొచ్చారు. ఆరోగ్య శ్రీ రూప శిల్పి, ఫీజు రీయింబర్స్మెంట్ ప్రదాత వైఎస్ఆర్ అడుగు జాడలలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ముందు వెళ్లాలని సూచించారు. విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి నిధులు నేరుగా తల్లి అకౌంట్లో వేయడం ద్వారా కొందరు తాగుబోతు తండ్రుల వల్ల ఆ డబ్బులు నిరుపయోగమై విద్యార్థుల విద్య ఉపయోగపడటం లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జెఎసి నేతలు రాజా రత్నం, శివ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మన 41వ వార్డు జ్ఞానాపురం మరియు సుబ్బలక్ష్మి నగర్లో విఎంఆర్డిఏ చైర్మన్ ద్రోణం రాజు





శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మరియు మాజీ ఉడా చైర్మన్ యాంద్రపు మరియదాసు పర్యవేక్షణలో మన వైకాపా కార్పొరేటరు అభ్యర్థిని యాంద్రపు ఫాతిమారాణి అధ్యక్షతన వార్డులో గల ప్రతీ వీధిలో దివంగత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ జయంతి వేడుకలు సామాజిక దూరం పాటిస్తూ ప్రతీ వీధిలో నిర్వహించారు.

– వార్తావళి, విశాఖపట్నం, దక్షిణం

# విశాఖ రూరల్

## పంచాయితీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే అమర్‌కు ఏఐటీయూసీ వినతి



**అనకాపల్లి, వార్తావళి, జూలై 8 :** మండలంలోని వివిధ పంచాయితీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన. లక్ష్మణకోరారు బుధవారం అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ. అమర్ నాథ్ కు వినీతిపత్రం సమర్పించారు ఈ కోన. లక్ష్మణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు గా పారిశుద్ధ్య పని వృత్తిగా నమ్ముకొని జీవవనం సాగిస్తూ కన్న తల్లి చేయని పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు లేక ఉన్న జీతాలు సకాలం లో అందక దుర్భమైన జీవితం గడుపుతున్నారు నేడు దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి లో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజలు ప్రాణాలు ముఖ్యంగా పనిచేస్తున్న వారికి గత 3 నుంచి 9 నెలలుగా జీతాలు రాక ఆకలితో జీవితాన్ని కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని. కరోనా నేపద్యంలో సేవలు చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు శానిటేషన్,మాస్కులు,గ్రోజులు వంటి సదుపాయాలు కల్పించి కార్మికులకు ఒక్కనెల అదనపు జీతంఇవ్వాలని, ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా పార్టీలు, పాలక వర్గాలు, కాంట్రాక్టర్లు మారిన కార్మికులు మాత్రం అదే పంచాయితిలో పనిచేస్తున్నారు అయితే కొత్తగా అధికారంలోకి వచ్చిన తమ పార్టీ నాయకులు కార్మికులను వేదింపులు, బెదిరింపులు గురిచేయడం మానుకోవాలని కోరారు .ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం నుంచి కార్మికులు కు మెరుగైన జీవితం అందించితామని ఉద్యోగ భద్రత కల్పించితామని చెప్పారని కానీ క్రింది స్థాయి నాయకులు మాత్రం పార్టీకి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేవిందంగా పనిచేస్తున్నారని అన్నారు అలాంటి వారినుంచి వేదింపులు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. లేకుంటే ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో అన్ని రంగాల కార్మికులు తో కలిసిఉద్యమం చేస్తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో ఎమ్. అప్పలరాజు, లోవరాజు, అప్పారావు, బాలరాజు, కోటి.కె. సూరిబాబు, బి. అప్పారావు, తో వివిధపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## 83వ వార్డ్‌లో వైఎస్ఆర్ 71వ జయంతి వేడుకలు



**అనకాపల్లి, వార్తావళి, జూలై 8 :** 83వ కార్పోరేట్ వార్డ్ పరిదిలో జాజుల రమేష్ గారి పర్యవేక్షణలో వేల్పుల వీధి ఆరో వార్డు లో ఉగ్గిన అప్పారావు ఆధ్వర్యంలో సిద్ధి లింగేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ బోండా శంకర్రావు గారి ఆర్థిక సాయంతో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 71 వ జయంతి సందర్భంగా 60 మంది పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ కి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ జి రామ్మూర్తి , పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామ్ రాజు, మాజీ కౌన్సిలర్ కొణతాల మురళి కృష్ణ చేతుల మీదుగా కేక్ కటింగ్ పంపిణీ కార్యక్రమం జరిగినది. తదనంతరం వక్తలు మాట్లాడుతూ వైఎస్ఆర్ గారి రైతు పక్షపాతి అని, పేదలకు ఉచిత విద్యా,వైద్యం అందేలాచేసిన నాయకుడని, 108 సృష్టికర్తని, ఉచిత విద్యుత్ ప్రదాత అని అందుకే ఈనాడు ప్రతీ పేదవాడి గుండెల్లో దేవునిగా కీర్తిస్తున్నారనీ. తండ్రికి మించిన తనయుడిగా జగన్మోహన్ రెడ్డి ఇంకా ఎక్కువ ప్రజా సంక్షేమ పథకాలు అందించేలా నడుస్తున్నారనీ ,ఇక్కడ శాసనసభ్యులు గుడివాడ అమర్ నాథ్ కూడా నీతి వంతమైన పాలన అందిస్తూ మా అందరినీ ఆదర్శంగా నడిపిస్తూన్నారనీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విన్నకోటరాజా సతీష్, ఆళ్ల నాగేశ్వరరావు, బోండా వాసు, గొర్లి చిన్న, మద్దాల చలపతి, వార్డ్ ఇన్చార్జి నడిశెట్టి మదన్ మోహన్,కొంకి శ్రీరామ్మూర్తి, వేల్పుల గణేష్, గర్రెడ్డి నూకరాజు, రాజేష్, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు వేల్పుల వీధిపెద్దలు యువకులు అందరూ పాల్గొన్నారు.

## అధికారులకు పాచిపెంట శాంతకుమారి కృతజ్ఞతలు



**అరకు, వార్తావళి, జూలై 8 :** తాను, తమ పార్టీ విజ్ఞప్తి మేరకు దుంబ్రిగుడ గ్రామంలో గిరిజన కో–ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి గ్యాస్ ఏజెన్సీని ప్రారంభించినందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అరకు పార్లమెంట్ డిస్టిక్ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి కృతజ్ఞతలు తెలియచేసారు. ప్రజలు గ్యాస్ సిలిండర్లు కోసం ఎన్నో ఇక్కట్లకు గురయ్యేవారని ఇప్పుడు ఆ ఇక్కట్లన్నీ తొలగిపోయాయని సంతోషం వ్యక్తం చేసారు. వినతిపత్రం ఇచ్చిన వెంటనే స్పందించిన పాడేరు ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారులకు,గిరిజన కో–ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులకు, స్థానిక శాసనసభ్యుడు ఫల్గుణకు శాంతకుమారి ధన్యవాదాలు తెలియచేసారు.

## వైయస్ రాజశేఖర్‌రెడ్డి అందరివాడు: ఎమ్మెల్యే ముత్యాలనాయుడు



**మాడుగుల, వార్తావళి, జూలై 8 :** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చెయ్యడంతో పాటు నిరు పేదలకు ఉపయోగ పడే విధంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందని, అందుకే ఆయన అందరివాడిగా, అందరి మనసుల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకో గలిగారని స్థానిక శాసన సభ్యుడు బూడి ముత్యానాయుడు పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి 71వ జయంతి వేడుకలు సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణంలో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే 104 వాహనాన్ని ప్రారంభించిన ఆయన వైయస్ఆర్ అమరహే అంటూ పలు నినాధాలు చేశారు. అలాగే సీఎం సహాయ నిధి నుంచి అనారోగ్యంతో అవసస్థలు పడుతున్న ఆరుగురు వ్యక్తులకు 2లక్షల 38వేల రూపాయలకు సంబంధించి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత రాజశేఖరెడ్డి పాదయాత్ర చేసిన సమయంలో ప్రజల సమస్యలు తెలుసుకొని అధికార ముఖ్యమంత్రి పీఠమెక్కి ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి పేద, మధ్య తరగతి కుటుంబాలకు రైతులకు ఇలా అన్ని వర్గాలకు చెందిన వారిని ఆదుకున్నారని అన్నారు. ఆ రోజు ఆయన చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకున్న ప్రజలు నేటికి ఆయన జ్ఞాపకాలను గుండెల్లో దాచుకున్నారని అన్నారు. అయితే అదే విధంగా తండ్రి మరణాంతరం ఎన్నో వడిదుడికలను ఎదుర్కోన్న ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి కూడా తండ్రి ఆసయానికి అనుగుణంగా పని చెయ్యాలనే లక్ష్యంతో పాధయాత్ర చేసి ప్రజలు సమస్యలును తెలుసకొని ముఖ్యమంత్రి హొదాలో నేడు అన్ని విధాలుగా ప్రజలను ఆదుకొనే విధంగా అనేక పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నారని అన్నారు. వైయస్ జగన్ అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. అనంతరం వైయస్ జయంతి వేడుకలు సందర్భంగా స్థానిక వృద్ధాశ్రమంలో గల వృద్ధులకు పళు ్ల, రొట్టెలు నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అద్యక్షుడు తాళ్లపురరెడ్డి రాజారాం, వేమవరపు రామధర్మజ, సేనపతి గంగాధర్‌రావు, పెరుమాళ్ల వెంకటరావు, బమ్మిశెట్టి శ్రీను, కొట్యాడ బాస్కర్రావు, దేవరాపల్లి శ్రీను, సేనాపతి కొండలరావు తదితరులు పాల్గన్నారు.

## 82 వార్డ్‌లో వై.యస్.రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### నివాళులు అర్పించిన మందపాటి జానకిరామరాజు



**అనకాపల్లి, వార్తావళి, జూలై 8 :** శాసనసభ్యులు గుడివాడ. అమర్నాధ్ ఆదేశాలమేరకు పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి. జానకీరామరాజు పిలుపుమేరకు జీవీఎంసీ 82 వార్డ్ లో స్థానిక విజయరామరాజుపేట లో స్థానిక వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ.ముఖ్యమంత్రి స్వర్గీయ డా. శ్రీ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో స్థానిక వైసీపీ నాయకులు ఆడారి.శ్రీను,ఆడారి.స్వామి, ఉగ్గిన.శ్రీను, అల్లు.త్రినాధ్,దొడ్డి. హరిబాబు, దాడి.గణేష్, పొలమరశెట్టి.మోహన్, దాడి.శ్రీను, తుట్టా.లక్షినారాయణ, పలక.నాగు, పలక.వాసు, ఆడారి భాస్కర్,కళ్యాణ్, పల్లా.శ్రీను మరియు అభిమానులు పాల్గున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గున్న ప్రతిఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 71వ జయంతి

### నివాళులు అర్పించిన ఎంపి, ఎంఎల్ఏ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**అనకాపల్లి, వార్తావళి, జూలై 8 :** ఈరోజు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 71 వ జయంతి సందర్భంగా అనకాపల్లి స్థానిక బైపాస్ రోడ్డు, పెరుగు బజార్ వద్ద రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి గౌరవ శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు , పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి బిశెట్టి సత్యవతి , పార్లమెంటు పరిశీలకులు దాడి రత్నాకర్ , రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి పేదవారికి చీరలు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామ రాజు, కొణతాల జగన్నాధ రావు, డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ విష్ణు మూర్తి, కొణతాల మురళి కృష్ణ, మళ్ళ బుల్లిబాబు, గొర్లి సూరి బాబు, పొలమర శెట్టి మురళి, జాజుల రమేష్, పలకా రవి, బొడ్డేడ శివ, పెతకం శెట్టి జగన్ మోహన్ రావు, ఆళ్ళ నాగేశ్వరరావు, సూరి శెట్టి రమణ అప్పారావు, సకలా గోవింద్, నడిశెట్టి మదన్ మోహన్,మళ్ళ రామచంద్ర రావు , గైపురి రాజు , ఉగ్గిన అప్పారావు, కోటిపల్లి జేజిబాబు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 71వ జయంతి



**అనకాపల్లి, వార్తావళి, జూలై 8 :** వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కరుడు గట్టిన కాంగ్రెస్ వాదని అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి ఐ.ఆర్.గంగాధర్ అన్నారు.బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 71వ జయంతి కార్యక్రమం జరిగింది.ముందుగ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి గంగాధర్ ఫులమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగ గంగాధర్ మాట్లాడుత్షు కాంగ్రెస్ పార్టీకి విధేయుడైన రాజశేఖర్ రెడ్డి సోనియాగాంధీ ఆశీస్సులతో రెండు పర్యాయంలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాగలిగారని కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి క్షుడ తన రాష్ట్ర ప్రజా సంక్షేమ పథకాలకు ఇందిర,రాజీవ్ పేర్లతో నిర్వహించి పెద్ద ఎత్తున ప్రజాదరణ పొందగలిగారని అన్నారు.రాజశేఖర్ పాలన ఫ్పూర్తిగ కాంగ్రెస్ పార్టీ ఆలోచనా విధానంతోనే కొనసాగిందని గంగాధర్ అన్నారు. రాజశేఖర్ రెడ్డి వినయం, విధేయత, పార్టీ పట్ల క్రమశిక్షణ కలిగిన నాయకుడైనందునే కాంగ్రెస్ పార్టీ అతనికి అన్ని విధాలుగ సహకరించిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ త్యాగాలకు మారుపేరనే విషయాన్ని రాజశేఖర్ చాలా సందర్భాలలో చెప్పారని అన్నారు. పట్టణ కాంగ్రెస్ కమిటీ కన్వీనర్ తుట్టా రమణ మాట్లాడుత్షు .రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ విదేయుడని అన్నారు.జిల్లా య్షుత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి సంతోష్ మాట్లాడుత్షు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగ రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ బి.సి.సెల్ నాయకుడు గౌరీపట్నపు గున్నబాబు, రాపేష్, దిలీప్ కుమార్,కోన పవన్, పెమటకోట నవీన్, స్వామి మ్నెదలగు వారు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ హాస్పిటల్‌లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 71 జయంతి వేడుకలు



**అనకాపల్లి, వార్తావళి, జూలై 8 :** ఎన్టీఆర్ హాస్పిటల్ లో స్వర్గీయ డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి గారు 71 జయంతి సందర్భంగా కోరిబిల్లి పరి చేతుల మీదుగా ఎన్టీఆర్ హాస్పిటల్‌లో స్టాఫ్‌కి, గర్భిణీలకు, హాస్పిటల్ పేషెంట్స్‌కి మాస్కులు, పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిధి పీలా పూర్ణ చంద్రరావు (మాజీ డైరెక్టర్). బంగారు నాయుడు.బుల్లెట్ జగన్.బుద్ధా అయ్యప్ప. గణేష్ .బీమా. ప్రసాద్, లచ్చబాబు, యేషు పాల్గున్నారు.

## ఓసి సంఘం ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**మైదుకూరు, వార్తావళి, జూలై 8 :** మైదుకూరు మండలం జాండ్ల వరం గ్రామంలోని ఓ సి సంఘం వ్యవస్థా పక అధ్యక్షుడు కందనూరు వెంకట సుబ్బారెడ్డి నివాసము నందు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది .వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు అన్ని కులాలకు, అన్ని మతాలకు, అన్ని వర్గాల ప్రజలకు అతీతంగా తన కు ఓట్లు వేయని వారికి సైతం ప్రతి ఒక్కరికీ పలికిన ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే రాష్ట్రంలో అది ఒక వైయస్ రాజశేఖర్ రెడ్డి గారే అని ఓసి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కందనూరు వెంకట సుబ్బారెడ్డి గారు ఈ సందర్భంగా తెలిపారు .వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి రోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రైతు దినోత్సవంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాపాడు మండలం, బద్రి పల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, ఓసి సంఘం మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జి లింగందిన్నె వెంకట సుబ్బారెడ్డి ,ఓసి సంఘ నాయకులు సార్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్లికార్జున్రెడ్డి, రాజోలి రాజారెడ్డి రవీంద్రారెడ్డి, తువ్వ పల్లె చంద్ర ,ఐటి విభాగం నాయకులు హరినాథ్ రెడ్డి గ్రామ ప్రజలు ము తూరు నాగ, బుచ్చయ్య నాయుడు, గంగి నాయుడు, బసవా పురం సుబ్బయ్య, గడ్డం నారాయణ ,సుంకయ్య, నల్లి బోయినా ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



వైస్సార్ జయంతి సందర్భంగా.. వైస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన.. గొలుగొండ మండలం సినియర్ నాయకులు రాయపురెడ్డి నాగేశ్వరావు గారు లెక్కల సత్యనారాయణగారు మండల యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు గారు జక్కు చిన్నగారు ఎస్సీసెల్ జువ్వలదేవుడుగారుబిగ్రామబినాయకులు పాల్గొన్నారు.

**– వార్తావళి, గొలుగొండ**



పాకలపాడు గ్రామంలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారి 71వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెడిశెట్టి బెన్నయ్య నాయుడు, పార్టీ అధ్యక్షుడు ఈ. రాంబాబు, ఎంపీటీసీ అభ్యర్థి యళ్ల నాయుడు, చింతంరెడ్డి అప్పలనాయుడు, రాజన అప్పలనాయుడు, మాసరపు మణిక్యం, గండి చంద్రశేఖర్, మూకల అప్పలనాయుడుతో పాటు మరికొందరు పాల్గొని జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. **– వార్తావళి, పాకలపాడు**



రైతు బాంధవుడు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జోగంపేట రైతు భరోసా కేంద్రం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్న కార్యకర్తలు అభిమానులు.

**– వార్తావళి, జోగంపేట**



రావణాపల్లి రైతు భరోసా కేంద్రములో రాజశేఖరరెడ్డి 71వ జన్మదినవేడుకలు గ్రామ వైసీపీ నాయకుల ఆద్యరములో జరుపుకున్నాము. **– వార్తావళి, రావణాపల్లి**

## రక్తదాన శిబిరం విజయవంతం



**చోడవరం, వార్తావళి, జూలై 8 :** వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు సందర్భంగా మాడుగుల కేంద్రం మోదకొండమ్మ ఆలయ సమీపంలో గల తులసీ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే ముత్యాలనాయుడు పర్యావేక్షణలో ఏర్పాట్లు చేసిన రక్తధాన శిభిరానిక వేశేష స్పంధన లభించింది. ముత్యాలనాయుడు ఆదేశాల మేరకు స్థాణిక నిర్వహించిన ఈ శిభిరానికి విశాఖపట్నం లైఫ్ షేర్, రోటరీ క్లభ్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ శిభిరానికి స్వచ్ఛందంగా 180మంది హాజరై రక్తాన్ని అందించారు. ఈ శిభిరానికి ముత్యాలనాయుడు హాజరై రక్తం అందిస్తున్న వారిని పరామర్శించి అభినంధించారు. రక్తధానం చెయ్యడం మరొకరు ఆపధలో ఉన్న సమయంలో ఆదుకోవడమేనని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు యువత ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఆయన వెంట ఎంపీడీవో పోలినాయుడు, పంచాయతీ కార్యదర్శి సీహెచ్ఆర్ఎం సత్యన్నారాయణ, వైద్యురాలు మునిలక్ష్మి, వ్యవసాయశాఖ అధికారి తదితరులు పాల్గన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి

**బుచ్చయ్యపేట, వార్తావళి, జూలై 8 :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 71వ జయంతి వేడుకలు, రైతు దినోత్సవాన్ని బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక వైసీపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ సేవలను స్మరించుకున్నారు. బుచ్చియ్యపేటలో పేద వృద్ధులకు, వికలాంగులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. మండల వైసీపీ అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, గొలగాని శ్రీనివాస్ యాదవ్, సుంకర గాంధీ, సుంకర శ్రీను, కోవెల జనార్ధనరావు,దొండా శ్రీరామమూర్తి, అచ్చియ్యదొర, సిరిగిరిశెట్టి నానాజీ, పొలిమేర కృష్ణ, బి.వరలక్ష్మి,బోయిన నారాయణ మూర్తి,యల్లపు విజయ్ కుమార్, వీర్ల సురేష్, పాల్గొన్నారు.



# విశాఖపట్నం వార్తలు

## అరకులో ఘనంగా వై.ఎస్.రాజశేఖర్రెడ్డి జన్మదిన వేడుకలు



**అరకు, పశ్చిమం, వార్తావళి, జూలై 8:** సంక్షేమంలో స్వర్ణయుగాన్ని ప్రజలకు అందించిన ఘనత దివంగత కాంగ్రెస్ ముఖ్యమంత్రి వై.ఎస్ దేనని శాంతకుమారి అన్నారు. ఈ రోజు అరకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి ఆధ్వర్యంలో దివంగతనేత వై.ఎస్. రాజశేఖర్రెడ్డి 71 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 2004,2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని, వృద్ధులకు వృద్ధాప్య పింఛన్ అమల్లోకి తీసుకువచ్చారని శాంతకుమారి గుర్తుచేశారు. రైతులకు ఉచిత విద్యుత్,ఫీజు రియంబర్స్మెంట్,ఆరోగ్యశ్రీ పథకం,108 వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వైఎస్ ప్రజల హృదయాలను గెలుచుకున్నారని శాంతకుమారి అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అభ్యర్థి భీమిడి రాధమ్మ,మండల మహిళా అధ్యక్షురాలు నోగిలి చంద్రకళ,మండల మహిళ వైస్ ప్రెసిడెంట్ ఉల్లి నీలవేణి,మండల ఎస్ టి సెల్ ప్రెసిడెంట్ ధనరాజు,మండల వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ రావు,మండల కో ఆర్డినేటర్ సన్యాసిరావు,ధనలక్ష్మి ,మాలతి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత రుణాలు ఇప్పించి సామాన్యులకు అండగా నిలవండి: ఐఎమ్ అహ్మద్



**విశాఖపట్నం, తూర్పు, వార్తావళి, జూలై 8:** కరోనా వైరస్ తో ప్రపంచమంతా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నవేళ ముఖ్యంగా ఆంధ్ర ప్రజలు అనేక ఇక్కట్లకు లోనయ్యారని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కొన్ని వర్గాల ప్రజలకు నగదు రూపంలో ఆర్థిక సహాయం చేసారని, అలాగే తాను ప్రతిపాదించినట్లు అందరికి బ్యాంకుల ద్వారా వ్యక్తిగత ఋణం ఇప్పించాలని వెల్ఫేర్ పార్టీ అఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు,ఆర్థికవేత్త,న్యాయవాది ఐఎమ్అహ్మద్ ఒక ప్రకటనలో కోరారు. మధ్య, దిగువ తరగతి ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఇదే పరిస్థితి కొనసాగితే పరువు చావుల దిశగా ఆలోచించే ప్రమాదం ఉందని అహ్మద్ ఆందోళన వ్యక్తం చేసారు.చేసుకునేందుకు పనులు లేక, జీతాలు సరిగా రాక,చేతిలో డబ్బులు లేక,ఇంటిఅద్దెలు,దుకాణాల అద్దెలు కట్టలేక,ఇంట్లో రేషన్ లేక,అప్పిచ్చేవారు దొరక్క మధ్య, దిగువ తరగతి ప్రజల,వ్యాపారస్తుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని అహ్మద్ ఆవేదన వ్యక్తం చేసారు.ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి,కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలసీతారామన్ తోనూ,భారతీయ రిజర్వు బ్యాంకు తోనూ చర్చలు జరిపి మధ్య,దిగువ తరగతి ప్రజలకు,చిన్న వ్యాపారస్తులకు వారి అవసరాలమేరకు, అర్హతలమేరకు లక్ష నుంచి ఐదు లక్షల వరకు వ్యక్తిగత రుణాలు ఇప్పించేదిశగా కృషిచేయాలని అహ్మద్ విజ్ఞప్తి చేసారు.ప్రస్తుత బ్యాంకుల నిబంధనల ప్రకారం సామాన్యుడు వ్యక్తిగత ఋణం పొందడం అసాధ్యం అని,ప్రస్తుత ఆపత్కాలంలో నిభంధనలు సరళీకృతం చేసేలా కేంద్రంతోనూ, బ్యాంకు అధికారులతోను ముఖ్యమంత్రి చర్చించి సామాన్యులను ఆదుకోవాలని అహ్మద్ కోరారు. ఇంటి ఒప్పంద పత్రాలు,ప్లాట్ ఒప్పంద పత్రాలు, ద్విచక్ర వాహన యజమాన్యపత్రం,ఫోర్ వీలర్ యజమాన్యపత్రం, ఉద్యోగస్తుని హామీ, లేదా ఎవరైనా అర్హత ఉన్న బంధుమిత్రులహామీ, ఏదయినా డిగ్రీ, ఇంటర్మీడియట్,సాంకేతిక విద్య సర్టిఫికెట్, ఆధార్ కార్డు తో స్వీయ ప్రమాణ పత్రం,బార్ కౌన్సిల్ సర్టిఫికెట్, భార్య భర్తల పేరుమీద ఉన్న ఉమ్మడి ఆస్తుల ను హామీగా తీసుకునేలా రుణ సదుపాయం కల్పించేలా జగన్ మోహన్ రెడ్డి చొరవ తీసుకోవాలని అహ్మద్ కోరారు.ఇందులో పదిశాతం బ్యాంకులు ప్రాసెసింగ్ ఖర్చుల క్రింద తీసుకుని, ఆరు నెలల మారటోరియం ఇస్తే అందరికి వెసులుబాటుగా ఉంటుందని అహ్మద్ అభిప్రాయపడ్డారు.

ఇప్పటికే ఈ ప్రతిపాదన పత్రాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలాసీతారామన్, రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి లకు పంపినట్లు అహ్మద్ తెలిపారు.తక్షణం జగన్ మోహన్ రెడ్డి స్పందించి తాను ప్రతిపాదించిన అంశాలను అమలుపరిచి కేంద్రానికి,అలాగే మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని తద్వారా దిగువ, సామాన్య, మధ్య తరగతి ప్రజలు, వ్యాపారస్తులను ఆదుకున్న మహామనీషిగా చరిత్రలో నిలిచిపోతారని అహ్మద్ అన్నారు.అలాగే బీజేపీ తో కలిసి పనిచేస్తున్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా ఈ అంశాలకు మద్దతివ్వాలని అహ్మద్ కోరారు.

## వైఎస్సార్‌కు ఘన నివాళులు



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, జూలై 8:** తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల గుండెచప్పుడు పులివెందుల పులి బిడ్డ శత్రువులను నిద్ర లేకుండా చేసిన వ్యక్తి చనిపోయి కొన్ని సంవత్సరాలు అయినా ప్రజల్లో గుండెల్లో చిరు స్థానం ఉన్న మనిషి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఒక మనిషి నవ్వితే గుర్తుకు వచ్చే వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో గడగడలాడించే వ్యక్తి కోయి కోయి కుయి అంటూ చెప్పిన వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిచచ గారు మీరు లేని లోటు ఎప్పటికీ మరవలేము సార్ మీరు నిజంగా మా గుండెల్లో మా బతుకుల్లో బతికే ఉన్నారు సార్.29వ వార్డ్ వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ప్రజాసేవకుడు ఉరికిటి నారాయణరావు అద్వర్యంలో జగదాంబ జక్షన్‌లో గల వైస్సార్ విగ్రహాన్ని కి తుదిమెరుగులు దిద్దారు...అనంతరం రాజన్న విగ్రహాన్ని కి పూల మాలలు వేశారు కేక్ కటింగ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో రక్తదానం కార్యక్రమం చేపట్టారు. హాట్సాఫ్ వైయస్సార్ చహాట్సాఫ్ వైయస్ జగన్మోహన్ రెడ్డి హ్యాట్సాఫ్ శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు చచజై నారాయణ అన్నజై జై వార్డ్ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు 29వ వార్డ్ దక్షిణ నియోజకవర్గం విశాఖపట్నం.



రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు ఈ రోజు ఉదయం ఆనందపురం, వేములవలసలో రైతు భరోసా కేంద్రం సందర్శించి విత్తనాలు, పురుగు మందులు పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, పలువురు అదికారులు, ఈ కార్యక్రమానికి హాజరైనారు.

– వార్తావళి, రాజేష్, ఫోటోగ్రాఫర్

## వైఎస్ రాజశేఖరరెడ్డికి కాంగ్రెస్ ఘన నివాళి



**విశాఖపట్నం, ఉత్తర, వార్తావళి, జూలై 8:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అమలుచేసిన సంక్షేమ పథకాలనే ఇప్పుడు దేశంలోని పాలకులందరూ అమలుపరుస్తున్నారని విశాఖ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు అన్నారు.డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 71వ జయంతి సందర్భంగా ఈ రోజు విశాఖ నగర కాంగ్రెస్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు.ముందుగా వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘూనా నివాళులు అర్పించారు.కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అధినేత్రి సోనియాగాంధీ ఆశీస్సులతో ఫీజు రీఎంబెర్సెమెంట్, ఆరోగ్యశ్రీ, 108, 104 వంటి అనేక ఉత్తమమైన సంక్షేమపథకాలు ప్రవేశపెట్టారని సంకు వెంకటేశ్వర రావు కొనియాడారు. రైతులకు,మహిళలకు, యువతకు, వైస్సార్ ఇప్పటికే గుర్తుండిపోతారని వెంకటేశ్వర రావు అన్నారు.ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి మాట్లాడుతూ పేదలు మర్చిపోలేనివిధంగా అనేక మహొన్నతమైన కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహొన్నతమైన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని కీర్తించారు. కోవిడ్.-19 నిబంధనలనుసరించి నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏపీజిఆర్పిఎస్ చైర్మన్ వేగి వెంకటేష్, సునందాదేవి,మహమ్మద్అలీ సింకా,సోడాదాసుసుధాకర్, గంగాధర్,వీరబాబు,జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.



**36వ వార్డు సున్నపువీధిలో**

మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 71వ జయంతి బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 36వ వార్డు వైస్సార్సీపీ అభ్యర్థిని కొప్పుల స్వర్ణలత, 36 మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు గారు, 36వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ గుడివాడ శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అదితిగా.. విఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా.. ఒజెకెకె రాజు (చిన్న), మున్న.. ఒదురు వేణు, బండారు రవి, ఉదయ్ భాస్కర్, సూర్యనారాయణ, హుస్సేన్.. కడియం ప్రసాద్ గారు.. శంకర్ గారు.. జమిల్ .. మదీన.. మార్గాన్ని చిన్న గారు.. లక్ష్మి.. బేగం.. కానక రాజు.. లాస్మోజీ.. కోరుకొండ సూర్యప్రసాద్... యూత్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.





జన నేత స్వర్గీయ శ్రీ వైఎస్ రాజ శేఖర రెడ్డి గారి 71 వ జన్మదిన సందర్భంగా నర్సీపట్నం లో 104 వాహనాలను ప్రారంభించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ పెట్ల ఉమా శంకర గణేష్ గారు


– వార్తావళి, రాజేష్, ఫోటోగ్రాఫర్

## ఇవిఎం గొడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, జూలై 8:** ఇవిఎం, వివి ప్యాడ్ ల గొ డౌన్ ను జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ సందర్శించారు. చినగదిలి లోని ఇవిఎం, వివి ప్యాడ్లను ఉంచిన గొడౌన్ ను ప్రజా ప్రతినిధుల సమక్షములో బుధవారం సందర్శించారు. గొ డౌన్ లో ఉన్న ఎన్నికల సామగ్రిని నియోజక వర్గాల వారీగా ఉంచిన యంత్రాలను ఆయన పరిశీలించారు. విశాఖ రూరల్ తహసిల్దార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని సిఫ్టుల్లో ఉంటారని సెంట్రీలో ఉన్న గార్డులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. శ్రీదేవి, విశాఖపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి పెంచల కిశోర్, విశాఖ రూరల్ తహసిల్దార్ నరసింహమూర్తి, వై.యస్.ఆర్. పార్టీ, టి.డి.పి., బి.జె.పి., తదితర పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశఖరరెడ్డి 71 వ జయంతి మహొత్సవం



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, జూలై 8:** వై యస్ రాజశఖరరెడ్డి గారి 71 వ జయంతి మహొత్సవాన్ని విశాఖ దక్షిణ నియోజక వర్గం అల్లీపురం 32వ వార్డు వైసిపి అధ్యక్షులు మరియు కార్పొరేటర్ అభ్యర్థి మూలే రామి రెడ్డి గారి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వి ఎం ఆర్ డి ఎ చైర్మన్, దక్షిణ నియోజక సమన్వయ కర్త శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వై ఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలు మరపు రాని వని కొనియాడారు. అదే విధంగా ప్రస్తుత సీఎం వై యస్ జగన్ మోహన్ రెడ్డి 30 లక్షల ఇండ్లు పేద ప్రజలకు ఇవ్వడం జరుగు తుంది. ఈ కార్యక్రమంలో రామాలయం ప్రసిడెంట్ సుబ్రమణ్యం, మన్మదరావు, గాంధీ, మళ్ళ కోటి, భాను మూర్తి, గంధం తిరుపతి రెడ్డి, నవశీద్, సారధి, నారాయణమ్మ, నీరజ్ ,సత్యవతి, ఆదిబాబు, సంతోష్, అయ్యపు రెడ్డి మరియు పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్జీ పాలిమర్స్ కేసు నిందితులకు 22 వరకూ రిమాండ్

**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, జూలై 8:** ఎల్జీ పాలిమర్స్ కేసుకు సంబంధించి 12 మంది నిందితులను నేడు జూమ్ యాప్ ద్వారా పోలీసులు మెజిస్ట్రేట్ ముందు హాజరపరిచారు. నిందితులకు ఈ నెల 22 వరకు మెజిస్ట్రేట్ రిమాండ్ విధించారు. కాసేపట్లో 12 మంది నిందితులను పోలీసులు సెంట్రల్ జైలుకు తరలించనున్నారు.

## పోలీసులకు గ్లౌజులు, శానిటైజర్ల పంపిణీ



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, జూలై 8:** విశాఖ నగరంలో కరోనా వైరస్ రోజురోజుకు విజృంబిస్తున్నవేళ కోవిడ్-19 ఫ్రంట్ వారియర్స్ పోలీసులకు కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు పీపీఈ కిట్స్,మాస్కు,గ్లౌజ్లు,శానిటైజ్లు అందచేశారు.ఈ రోజు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ అధికారులకు వీటిని అందచేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నగరంలో పోలీసులు కూడా వైరస్ బారిన పడటం పట్ల ఆందోళన వ్యక్తం చేసారు.కరోనా మహమ్మారి పట్ల ముందుండి పోరాడే పోలీసులు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.విధులు నిర్వహించే పోలీసులకు ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించాలని నాగరాజు కోరారు.విధులు నిరంతరం పోలీసులు చేస్తున్న సేవలను నాగరాజు కొనియాడారు.రెండవ పట్టణ పోలిసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ రక్షణకు ఉపయోగపడే సామగ్రిని అందించిన నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ మాస్కు ధరించాలని.భౌతికదూరం పాటించాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని వెంకట రావు విజ్ఞప్తి చేసారు.



దివంగత నేత, రాజశేఖర్ రెడ్డి జయంతి మహొత్సవములు విశాఖ దక్షిణ నియోజకవర్గం లో పాత 21 వ వార్డు, (ప్రస్తుత 30వ వార్డులో) వార్డు ప్రెసిడెంట్, దశ మంతుల మాణిక్యాలరావు గారి ఆధ్వర్యంలో, వైయస్సార్ పార్టీ సీనియర్ నేతలు, పడాల శ్రీనివాస్ రెడ్డి గారు, పెంటపల్లి.సత్యనారాయణ గారి చేతుల మీదగా కేక్ కటింగ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ ప్రెసిడెంట్, నభి, గౌస్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కొన. శంకర్, మీడియా సెల్ ఆనంద్, సీనియర్ నాయకులు సహదేవుడు గారు, కోడూరు రూప, కొండమ్మ, ఏర్ణిఅమ్మ, చిన్ని గారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు, వాలంటరీలు. పాల్గొన్నారు. – వార్తావళి, దక్షిణం,

**విలేకరులు కావలెను**

'వార్తావళి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు పశ్చిమగోదావరి, అనంతపురం జిల్లాల్లో జిల్లా ఇన్‌చార్జ్‌లుగా పనిచేయుటకు కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

7032034001, 8500159006

## వృద్దులకు బియ్యం పంపిణీ

**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, జూలై 8:** దివంగత నేత, జన హృదయ నేత, స్వర్గీయ మన ప్రియతమ యెడుగూరి సందింటి రాజశేఖర రెడ్డి జన్మదిన సందర్భంగా34వ వార్డ్ అచ్చియమ్మ పేట వద్ద గల ఆయన విగ్రహంనకు విశాఖ సిటీ మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరీ, వార్డ్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ లింగం శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాలుళు అర్పించారు. అనంతరం వృద్దులకు బియ్యం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మహనేత అమలు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్యకర్తలు సురాడ మసేను, వాసుపిల్లి ఎల్లారావు, గరికిన కొండబాబు (యూత్), అంబటి వెంకటరావు, సురాడ నూకరాజు (వైట్), లండా అప్పారావు, బొడ్డు అప్పరావు, మైలపిల్లి నూకరాజు (తుతు), నడిగడ్ల పైడిరాజు, గరికిన లక్ష్మణ్, కొనాడ అప్పరావు (వెల్డర్), మరియదాసు, నారాయణ (పెయింటర్) పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తోనే ప్రగతి



**వార్తావళి, విశాఖపట్నం, తూర్పు, జూన్, 08:** కాంగ్రెస్ పార్టీ తోనే ప్రగతి సాధ్యమని ప్రజలు వాస్తవవిషయాలు తెలుసుకొని పార్టీని బలపరచాలని నగర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి తోట వాసుదేవరావు విజ్ఞప్తి చేశారు దివంగత కాంగ్రెస్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 71వ జయంతి సందర్భంగా బుధవారం 34వవార్డు మనోరమ థియేటర్ ఎదురుగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తోటవాసుదేవరావు మాట్లాడుతూ భారతదేశంలో అస్థిరతకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇళ్ల స్థలాల విషయంలో పేదలందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరారు.ముందు ముందు కాంగ్రెస్ పార్టీ దేశంలో నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుందని వాసుదేవరావు చెప్పారు

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006